ONE click
ePaper
www.shanmukhavelugu.com

షణ్ముఖ
SHANMUKHAVELUGU వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 258
గురువారం 01 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

క్వాంటమ్ నుంచి ఉద్యోగాల వరకు.. ఏపీ భవిష్యత్‌పై లోకేశ్ కీలక వ్యాఖ్యలు

20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమన్న మంత్రి లోకేశ్
యువత మార్పు కోరుకుంటోందన్న మంత్రి
డీఎస్సీపై ఆరోపణలను కొట్టివేసిన లోకేశ్
అమరావతిలో 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు ప్రస్తావన
పెట్టుబడులకు 3ఎస్ విధానం అనుసరిస్తున్నామని వివరణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 30)
యువతకు ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్-- 2026లో సీనియర్ జర్నలిస్టు, ఇండియా టుడే కన్సల్టింగ్ ఎడిటర్ రాజ్‌దీప్ సర్దేశాయ్‌తో జరిగిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు.

యువతకు ఉద్యోగాలే తొలి లక్ష్యం


యువత తమను అడుగుతున్నది ఒక్కటేనని.. మరిన్ని ఉద్యోగాలు కల్పించాలని కోరుకుంటున్నారని లోకేశ్ చెప్పారు. అందుకే ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. విద్యా పాఠ్యాంశాలను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మారుస్తున్నామని, వివిధ రంగాల్లో పెట్టుబడులు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు పెంచుతున్నామని చెప్పారు.

జెన్-జీ మార్పు కోరుకుంటోంది

కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా యువతలో కొత్త మార్పు కనిపిస్తోందని లోకేశ్ అన్నారు. వ్యవస్థలో మార్పులు రావాలని కోరుకుంటున్న యువత ఒక వర్గంగా ముందుకు వస్తోందని చెప్పారు. యువతతో కలిసి సమస్యలకు పరిష్కారాలు వెతకడం తనకు ఉత్సాహాన్నిస్తోందన్నారు.

2

జగన్ పాలనలో అలానే జరిగింది



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 30)
అది ఏపీ అయినా.. తెలంగాణ అయినా.. చివరకు కేంద్రమైనా.. ప్రభుత్వాలపై విమర్శలు, నిందలు కామన్. ఏపీ మంత్రి డోలా బాల వీరాంజ నేయ స్వామి అన్నట్టుగా ఎంత చేసినా ప్రభుత్వంపై నిందలు పడుతూనే ఉంటాయి. ఎందుకంటే.. విశాల పాలనలో అందరినీ సంతృప్తి పరచడం కూడా ప్రభుత్వాలకు సాధ్యం కాదు. దీంతో కొన్ని కొన్ని వర్గాలు ప్రభుత్వాలపై విమర్శలు చేస్తాయి. నిరసనలు కూడా వ్యక్తం చేస్తాయి. అయితే.. గతంలో వైసీపీ హయాంలో విమర్శించేవారిపైనా.. ప్రశ్నించే వారిపైనా ఉక్కుపాదం మోపారు. ముఖ్యంగా ఉద్యోగులను ఎక్కడికక్కడ కట్టడి చేశారు. నిజానికి వారికి రావాల్సిన బకాయిలు.. ఇతర భత్యాలపైనే ఉద్యోగులు డిమాండ్ చేశారు. అయినప్పటికీ.. జగన్ సహించలేక పోయారన్న వాదనను చంద్రబాబు అప్పట్లో వినిపించారు. ఉద్యోగుల పక్షాన, ఉపాధ్యాయ వర్గాల పక్షాన నిలిచారు. దీంతో అదేఉద్యోగులు చంద్రబాబును కూటమిని కూడా బలపరిచారనడంలో సందేహం లేదు. అయితే.. ఇప్పుడు కూటమి సర్కారు కూడా అదే పంథాలో నడుస్తుండడం.. ఉద్యోగులపై ఉక్కుపాదం మోపేలా కేసులు పెట్టడంపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. -జగన్‌కు మీకు తేడా ఉంది బాబు గారు.. - అంటూ కొందరు సునిశితంగానే హెచ్చరిస్తున్నారు. మరికొందరు.. బాబు ఇలా చేయడం సరికాదని వ్యాఖ్యానిస్తున్నారు.

అసలు ఏం జరిగింది? : ఇటీవల గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు.(సెక్రటరీలు) పెద్ద ఎత్తున కదం తొక్కారు విజయవాడ వేదికగా ఉద్యమించారు. తమకు ప్రమోషన్లు కల్పించాలని.. సెలవులు ఇవ్వాలని, పీఆర్సీ అమలు చేయాలని.. ఇలా వారికున్న డిమాండ్ల చిట్టాను ప్రభుత్వం ముందు పెట్టారు. కానీ, సరైన చర్చలు జరగలేదు. దీంతో వారు విజయవాడలో ▶2లో

అద్దంకిలో వైసీపీ దిద్దుబాటు రాజకీయం!



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 30)
బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల రాజకీయ వాతావరణం కూటమి ప్రభుత్వ పట్టుతో పాటు ప్రతిపక్ష వైసీపీ పునర్వ్యవస్థీకరణ ప్రయత్నాలతో క్రియాశీలకంగా ఉంది. ప్రస్తుతం ఈ నియోజకవర్గానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో ముండ్లమూరు, కొరిశపాడు, జే.పంగులూరు, సంతమాగులూరు, అద్దంకి మండలాలు ఉన్నాయి. ఆయా మండలాల్లో మంత్రి గొట్టిపాటికి బలమైన కేడర్ ఉండడంతో స్థానికంలో అధిరిపోయే రిజల్ట్ ఖాయమని చెబుతున్నారు. అయితే.. వైసీపీ గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తోంది.

ఎమ్మెల్యే బలమైన నాయకుడిగా ఉన్నారన్నది స్థానికంగా జరుగుతున్న చర్చ. గొట్టిపాటి రవికుమార్ వరుసగా ఇక్కడి నుండి ఐదోసారి విజయం సాధించి రికార్డు సృష్టించారు. దీంతోపాటు కూటమి అధికారంలోకి రావడం, ఆయన రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం సంపాదించడంతో నియోజకవర్గంలోని అన్ని మండలాలపై టీడీపీ క్యాడర్ గట్టి పట్టు సాధించింది. ఇదే సమయంలో నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల్లో జనసేన పార్టీ కూడా విస్తరిస్తూ కూటమి బలాన్ని పెంచుతోంది. ఇదంతా స్థానిక ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని అంటున్నారు. ▶2లో

పల్లె పండుగ పనులకు రూ. 37 కోట్లు: గంటా



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 30)
నియోజకవర్గంలోని ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండలాల్లో రూ. 37 కోట్లతో 161 పల్లె పండుగ అభివృద్ధి పనులు చేపట్టనున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. అభివృద్ధిలో రాష్ట్రాన్ని పరుగులు తీయిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. పల్లె పండుగ 3.ా పనులకు ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పల్లె పండుగ 3.ాలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. 11 వేల కోట్ల పనులు జరగనున్నాయని చెప్పారు. 2024, 2025లో రూ. 20,600 కోట్ల పనులు చేపట్టామని వివరించారు. నగరానికి ధీటుగా గ్రామీణ ప్రాంతాలు సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, మినీ గోకులాలు, ఉద్యానవనాల పెంపకం వంటి పనులతో కళకళలాడడానికి పల్లె పండుగ కారణమన్నారు. ఆనందపురం మండలానికి రూ. 13.63 కోట్లు, పద్మనాభానికి రూ. 15.32 కోట్లు, భీమిలికి రూ. 8.10 కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇంకా ఎక్కడైనా అవసరముంటే అదనపు నిధులివ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. 13,218 పంచాయతీల్లోనూ ఏకకాలంలో గ్రామసభలను నిర్వహించడం ద్వారా పంచాయతీ రాజ్ శాఖ ప్రపంచ రికార్డు సృష్టించిందన్నారు. పన్నుల వసూలులో పారదర్శకత ▶2లో

ఈసీ వివాదంలో టీడీపీ స్టాండ్ ఇదే.. మంత్రి లోకేశ్ కీలక వ్యాఖ్యలు!



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 30)
జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఎన్నికల కమిషన్ వివాదంపై టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి లోకేశ్ తొలిసారి స్పందించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నారని విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈ విషయంపై జాతీయ స్థాయిలో ఆందోళనలు చేయగా, ఎన్డీఏ మిత్రపక్షాలు కూడా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేలా వ్యాఖ్యలు చేశాయని అంటున్నారు. ఈ విషయంలో ఈసీ నిజాయితీని నిరూపించుకోవాలని టీడీపీపీ నేత శ్రీకృష్ణదేవరాయలు చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఒక జాతీయ మీడియా చానల్ నిర్వహించిన కాంక్లేవ్ లో పాల్గొన్న మంత్రి లోకేశ్ ఈ వివాదంపై ఎదురైన ప్రశ్నకు ఆసక్తికరంగా సమాధానమిచ్చారని అంటున్నారు. ▶మిగతా 2లో

మోదీ-ట్రంప్ ఫోన్ కాల్.. వాణిజ్యం, రక్షణ, ఇంధనంపై కీలక చర్చలు

వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ
ప్రాంతీయ పరిణామాలపై అభిప్రాయాల మార్పిడి
ప్రపంచ శాంతి, భద్రతపై చర్చ
సన్నిహిత సంబంధాలు కొనసాగించేందుకు అంగీకారం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 30)
ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాల్లో కీలకమైన అంశాలపై చర్చించారు. ▶మిగతా 2లో

కృష్ణానదిపై మరో రెండు బ్యారేజీల నిర్మాణం: సీఎం చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 30)
భవిష్యత్తులో రాజధాని అమరావతిలో వంతెనలు, భారీ భవంతులు, బుల్లెట్ రైళ్లు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.
"ప్రపంచంలోనే నెంబర్ వన్ క్యాపిటల్‌గా అమరావతి తయారవుతుంది. ఇప్పటికే విజయవాడ, గుంటూరులో భూముల విలువ పెరిగింది. త్వరలో ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఆ తర్వాత ఔటర్ రింగ్‌రోడ్డు వస్తాయి. అనేక నగరాలకు కనెక్టివిటీ వస్తుంది. విశాఖపట్నం నుంచి చెన్నై వరకు నాలుగు లేన్ల రైల్వే ట్రాక్ వస్తుంది. ఇవన్నీ పూర్తయితే అమరావతి, గుంటూరు, విజయవాడ ఒక్కటై.. అమరావతి ▶ 2లో

మహిళలకు ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం: చంద్రబాబు

విజయవాడలో 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం
120 ఏళ్ల నాటి సమస్యకు
పరిష్కారం చూపినట్లు తెలిపిన సీఎం
రాష్ట్రవ్యాప్తంగా 26,401 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 30)
తమ ప్రభుత్వం 120 ఏళ్ల నాటి ఇళ్ల స్థలాల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలోని మకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొంత ఇల్లు అనేది పేదల జీవితకాల స్వప్నమని, దీని కోసం 40 నుంచి 50 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారు ఎందరో ఉన్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 26,401 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. ఎన్టీఆర్ జిల్లాలో లబ్ధిదారులకు సగటున 130 గజాల స్థలానికి పట్టాలు అందించినట్లు చెప్పారు. ఇది పేదల ఆత్మగౌరవానికి కట్టబెట్టిన పట్టాభిషేకమని, వారి చిరకాల వాంఛను నెరవేర్చామని పేర్కొన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం ▶మిగతా 2లో

క్వాంటమ్ నుంచి ఉద్యోగాల వరకు.. ఏపీ భవిష్యత్‌పై లోకేశ్ కీలక వ్యాఖ్యలు

డీఎస్సీపై ఆరోపణలు.. సర్టిఫికెట్లపై క్లారిటీ

ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ పరీక్షను పారదర్శకంగా నిర్వహించామని లోకేశ్ తెలిపారు. క్రీడా కోటాలో ఎంపికైన విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలే జారీ చేశారని చెప్పారు. ఈ అంశంపై కోర్టు, సీబీఐ దర్యాప్తు కోరినా.. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

అమరావతిలో 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్

క్వాంటమ్ టెక్నాలజీ ఊహ కాదని.. ఇది నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీ అని లోకేశ్ అన్నారు. తొలి 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. పరిశోధనలు, మెటీరియల్ సైన్స్, క్రయోజెనిక్ టెక్నాలజీ వంటి రంగాల్లో పని చేస్తూ క్వాంటమ్ ఎకోసిస్టమ్‌ను నిర్మించాలనుకుంటున్నామని చెప్పారు.

విద్యా వ్యవస్థలో సమూల మార్పులు

విద్యా వ్యవస్థ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మారాలని లోకేశ్ అన్నారు. గత రెండేళ్లలో 16 వేల మంది ఉపాధ్యాయులను నియమించామని తెలిపారు. ఏఐ నుంచి క్వాంటమ్ వరకు భవిష్యత్ టెక్నాలజీలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యా వ్యవస్థలో సంస్కరణలకు కనీసం దశాబ్ద కాలం పడుతుందని పేర్కొన్నారు.

పెట్టుబడులకు '3ఎస్' మంత్రం

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు తీసుకొచ్చేందుకు స్పీడ్, సర్వీస్, స్టెబిలిటీ అనే 3ఎస్ విధానాన్ని అనుసరిస్తున్నామని లోకేశ్ చెప్పారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వడం, వాటి పురోగతిని ఎప్పటికప్పుడు పెట్టుబడిదారులకు తెలియజేయడం, ప్రభుత్వాలు మారినా విధానాల్లో స్థిరత్వం ఉండేలా చూడటం తమ విధానమన్నారు. వ్యవసాయం నుంచి క్వాంటమ్ వరకు 23 క్లస్టర్లలో పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

పల్లె పండుగ పనులకు రూ. 37 కోట్లు: గంటా

ఉండాలని ఆవిష్కరించిన స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా గత ఏడాది రూ. 618 కోట్లు వసూలు కాగా, ఈ ఏడాది ఇప్పటికే రూ. వెయ్యి కోట్లు వసూలైందని వివరించారు. జల్ జీవన్ మిషన్ పనులతో గ్రామీణ ప్రాంతాలకు రక్షిత మంచినీరు లభిస్తోందని చెప్పారు. శాఖాపరమైన ప్రమోషన్లలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విప్లవాత్మక సంస్కరణలు తెచ్చారని ప్రశంసించారు. ఎంపీడీఓ వి.నగేష్, స్పెషల్ ఆఫీసర్ బి. రమేష్ నాయుడు, డిప్యూటీ ఎంపీడీఓ రమేష్ నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పుడు, గంటా నూకరాజు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, గొలగాని నరేంద్ర, పాసి నరసింగరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహిళలకు ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం: చంద్రబాబు

చేసిందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో డబుల్ ఇంజన్ సర్కార్ ఇప్పుడు జెట్ స్పీడ్‌తో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తోందని చంద్రబాబు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని, కూటమి ప్రభుత్వం ప్రతీ పేదవాడికి న్యాయం చేసేందుకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు విశాఖ, మంగళగిరి, విజయవాడ కార్యక్రమాలతో కలిపి సుమారు 60,000 పట్టాలు పంపిణీ చేశామని, వాటి విలువ సుమారు రూ.52,000 కోట్లు ఉంటుందని వివరించారు. లబ్ధిదారులు ఈ ఆస్తిని అమ్ముకోవద్దని, భవిష్యత్ కోసం కాపాడుకోవాలని సూచించారు.మహిళల కోసం 'స్త్రీ శక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని, భవిష్యత్తులో ఏసీ బస్సులను కూడా కొనుగోలు చేసి వాటిలోనూ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

మొదటిపేజీ తరువాయి

ఈసీ వివాదంలో టీడీపీ స్టాండ్ ఇదే.. మంత్రి లోకేశ్ కీలక వ్యాఖ్యలు!

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారని, కమిషన్‌లోని ఇతర సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నతంగా ఉండాల్సిన స్వయంప్రతిపత్త సంస్థలోనూ పారదర్శకత కొరవడిందంటూ జాతీయ స్థాయిలో ప్రతిపక్ష పార్టీలు పెద్దఎత్తున దుమారం రేపుతున్నాయి. ఈ తరుణంలో ఎన్డీయే కూటమిలోని టీడీపీ, ఎల్జేపీ వంటి మిత్రపక్షాలు ఈ వివాదాన్ని ఎలా చూస్తున్నాయనే దానిపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

విమర్శలను తోసిపుచ్చిన లోకేశ్

ఈ వివాదంపై జాతీయ మీడియా వేదికగా స్పందించిన నారా లోకేశ్.. ప్రతిపక్షాల వాదనలను గట్టిగా తిప్పికొట్టారు. ఎన్నికల్లో ఓటమి పాలైన ప్రతిసారీ నిందలను ఈసీపై, వ్యవస్థలపై నెట్టడం ప్రతిపక్షాలకు ఒక అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు. ఈవీఎంల ట్యాంపరింగ్ లేదా ఈసీ పక్షపాత వైఖరిపై వస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ... ఒకవేళ ఈవీఎంలు అధికార పక్షానికి అనుకూలంగా పనిచేస్తే, కేరళ, తెలంగాణ వంటి రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచింది? అని లోకేశ్ సూటిగా ప్రశ్నించారు. దీనివల్ల ఈసీ తీరుపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో హేతుబద్ధత లేదని ఆయన స్పష్టం చేశారు.

నిబంధనలపై స్పష్టత, వ్యవస్థలపై గౌరవం

గతంలో టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఎన్నికల ప్రక్రియ మరియు 'ఎస్ఐఆర్' (ꟻ×=) విధానంపై కొన్ని సందేహాలు తలెత్తిన విషయాన్ని లోకేశ్ గుర్తుచేశారు. అయితే, ఆ సందర్భంలో తాము కేవలం ఆరోపణలు చేయకుండా, నేరుగా ఎన్నికల కమిషన్‌ను సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నామని తెలిపారు. ఒక రాజకీయ పార్టీగా వ్యవస్థలను అకారణంగా విమర్శించడం కంటే, అనుమానాలు ఉన్నప్పుడు అధికారులను కలిసి వాస్తవాలు తెలుసుకోవడం బాధ్యత అని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాల సవరణ వంటి అంశాలపై పట్టుదలగా పనిచేయడమే అసలైన రాజకీయ పద్ధతి అని టీడీపీ నిరూపించిందని ఆయన పరోక్షంగా పేర్కొన్నారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ నిర్ణయాలు, కమిషన్‌లోని అంతర్గత భిన్నాభిప్రాయాలపై జాతీయ రాజకీయాలు వేడెక్కిన వేళ ఎన్డీయే కూటమి తరఫున నారా లోకేశ్ వ్యక్తం చేసిన అభిప్రాయాలు అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయ విమర్శలను తిప్పకొడుతూ, ఎన్నికల సంఘంపై నమ్మకం ఉంచాలని ఇతర మిత్రపక్షాలకు లోకేశ్ ఇచ్చిన స్పష్టమైన సందేశం ఇచ్చారని అంటున్నారు. అంతేకాకుండా లోకేశ్ వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో ఎన్డీయే మిత్రపక్షాల దృఢమైన వైఖరికి అద్దం పడుతున్నాయని అంటున్నారు.

మోదీ-ట్రంప్ ఫోన్ కాల్.. వాణిజ్యం, రక్షణ, ఇంధనంపై కీలక చర్చలు

వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని సమీక్షించినట్లు మోదీ తెలిపారు. ట్రంప్‌తో జరిగిన చర్చలు ఫలప్రదంగా సాగాయని మోదీ 'ఎక్స్'లో వెల్లడించారు. భారత్-అమెరికా సమగ్ర గ్లోబల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సన్నిహితంగా కొనసాగాలని ఇరు దేశాల నేతలు అంగీకరించినట్లు తెలిపారు.ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపైనా ఇద్దరూ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రపంచ శాంతి, భద్రతను ముందుకు తీసుకెళ్లేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై చర్చించారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నేతలు పునరుద్ఘాటించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. అలాగే భవిష్యత్తులోనూ పరస్పరం సంప్రదింపులు కొనసాగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది.భారత్-అమెరికా సంబంధాల్లో వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల వంటి రంగాలు ముఖ్యమైనవిగా కొనసాగుతున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్య సహకారం కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుతం సమగ్ర ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లో లేదని విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియా-యూఎస్ ట్రేడ్ ఫెసిలిటేషన్ పోర్టల్ పేర్కొంటోంది. గతంలోనూ మోదీ, ట్రంప్ పలుమార్లు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో జీ7 సదస్సు సందర్భంగా ఇద్దరూ భేటీ అయి భారత్-అమెరికా సంబంధాలపై చర్చించినట్లు విదేశాంగ శాఖకు సంబంధించిన వివరాలను ఉటంకిస్తూ తాజా నివేదికలు తెలిపాయి.

కృష్ణానదిపై మరో రెండు బ్యారేజీల నిర్మాణం: సీఎం చంద్రబాబు

అన్‌స్టాపబుల్ సిటీగా తయారవుతుంది. కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజీ ఉంది. దీనికి ఎగువన వైకుంఠపురం వద్ద, దిగువన చోడవరం వద్ద మరో రెండు బ్యారేజీల నిర్మాణం చేపడతాం. దీంతో విజయవాడ మొత్తం నీటితో కళకళలాడుతుంది" అని సీఎం తెలిపారు.

అద్దంకిలో వైసీపీ దిద్దుబాటు రాజకీయం!

గత ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసి ఓడిపోయిన చిన హనిమిరెడ్డి స్థానంలో పార్టీ అధిష్టానం సమూల మార్పులు చేస్తోంది. పార్టీ కేడర్‌ను యాక్టివ్ చేసేందుకు., నియోజకవర్గంలో పట్టు కోల్పోకుండా ఉండేందుకు కొత్త ఇన్‌చార్జ్ లను నియమించి సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ ఉనికిని కాపాడుకునేందుకు వైసీపీ శ్రేణులు ప్రయత్నిస్తున్నాయి. అయితే.. అనుకున్న విధంగా వైసీపీ దూకుడు ప్రదర్శించలేక పోవడం గమనార్హం. ఒకరకంగా చెప్పాలంటే.. ఒకప్పుడుశ్రేణులతో కళకళలాడిన వైసీపీ ఇప్పుడు జెండా మోసేవారు లేక ఇబ్బందులు పడుతోంది.మొత్తంగా చూస్తే, అద్దంకి మండలాల్లో ప్రస్తుతం అధికార పక్షం (కూటమి) పూర్తి ఆధిపత్యంలో ఉండగా, ప్రతిపక్ష వైసీపీ రాబోయే రోజుల్లో పుంజుకోవడానికి అంతర్గత బలోపేతంపై దృష్టి పెడుతోంది. అయితే.. కీలక నాయకులుగా ఉన్న కరణం ఫ్యామిలీ వైసీపీలోనే ఉన్నా.. పార్టీకి దూరంగా ఉంటోంది. దీంతో క్షేత్రస్థాయిలో వైసీపీ శ్రేణులపై ఈ ప్రభావం కనిపిస్తోంది. దీనికితోడు.. మంత్రి గొట్టిపాటి చేస్తున్న అభివృద్ధి పనులతో కూడా.. వైసీపీ కేడర్ విచ్ఛిన్నమైంది. ఫలితంగా స్థానిక ఎన్నికల్లో మండల పరిషత్‌ల నుంచి జిల్లా పరిషత్ వరకు కూడా.. కూటమిదే విజయం అనే పరిస్థితి కనిపిస్తోంది.

జగన్ పాలనలో అలానే జరిగింది

ధర్నా నిర్వహించారు. దీనిని అడ్డుకునేందుకుపోలీసులు భారీ ప్రయత్నం చేయడం.. ఈ క్రమంలో లాఠీ చార్జీలు, అరెస్టులు, అడ్డుకోవడాలు.. జరిగాయి. అయినా.. ఉద్యోగులు వెనక్కి తగ్గలేదు. ఇక, ఈ క్రమంలోనే ఓ పోలీసు ప్రాణాలు కోల్పోయారు.

తర్వాత ఏంటంటే..


ఇక, ఇప్పుడు సర్కారుపై ఎందుకు విమర్శలు వస్తున్నాయంటే.. బీఎన్ ఎస్ సెక్షన్ 170 ని ప్రయోగించారు. దీని కింద.. దాదాపు వందల మంది ఉద్యోగులపై కేసులు పెట్టినట్టు ఉద్యోగ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ సెక్షన్ ఏంటంటే.. ఎవరినైనా ఎలాంటి కారణం చూపించకుండానే అరెస్టు చేసేయొచ్చు. అదేసమయంలో ఎలాంటి నోటీసులు కూడా వారికి ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇది ఒకరకంగా నిర్బంధ సెక్షన్. దీనిని చిరు ఉద్యోగులుగా పేర్కొంటున్న సచివాలయ ఉద్యోగులపై పోలీసులు ప్రయోగించడాన్ని ఇప్పటికే 45 మందిపై కేసులు నమోదు చేయడాన్ని పార్టీలకు అతీతంగా అందరూ స్పందిస్తున్నారు. విమర్శిస్తున్నారు. జగన్ ఇలా చేసే కదా.. వ్యతిరేకతను తెచ్చుకున్నారు.. అంటూ చంద్రబాబుకు విన్నవిస్తున్నారు. ఇలాంటి దూకుడు మంచిది కాదని.. తప్పు చేసిన వారిని న్యాయపరంగా చట్ట పరంగా శిక్షించాలని .. కానీ ఇలా నిర్బంధ సెక్షన్లు విధించరాదని కోరుతున్నారు.

పల్లె పండుగతో నిధులు ప్రవాహం ఎమ్మెల్యే జూలకంటి మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా అడుగులు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 30)

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో పల్లెపండుగ కార్యక్రమం ద్వారా వేల కోట్ల నిధులతో రాష్ట్రంలోని గ్రామీణ మౌలిక వసతుల కల్పన జరుగుతోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. పల్లెపండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్-గ్రామీణ' పథకం నిధులు ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా మౌళిక వసతుల కల్పన, మిని గోకుల షెడ్లు వంటి నిర్మాణాలకు రూ.10 కోట్ల మంజూరు కాగా, బుధవారం కారంపూడి, దుర్గి మండలాల్లో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ముందుగా కారంపూడి బీసీ కాలనీలో రూ. 23 లక్షలు, దుర్గి మండలం అడిగొప్పల గ్రామంలో రూ.20 లక్షలు, మండల పరిధిలోని ఓబులేసునిపల్లె గ్రామంలో రూ.40 లక్షలు, రూ.2 లక్షలు విలువ చేసే మిని గోకులం షెడ్, దుర్గి మండల కేంద్రంలో రూ. 47 లక్షలతో నూతన సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం దుర్గి ఇందిరమ్మ కాలనీ రూ. 50 లక్షలతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు శ్రీనివాసరెడ్డి, ప్రసాదరావు, పంచాయతీరాజ్ ఏఈ సత్యానారాయణ, కూటమి పార్టీల నాయకులు నాయకులు పంగులూరు అంజయ్య, పంగులూరి పుల్లయ్య, బొల్నేడి శ్రీనివాసరావు, మునుగోటి సత్యనారాయణ, లింగా బ్రహ్మయ్య, సీతారామాంజనేయులు, గోళ్ల సురేష్ యాదవ్, బాలకృష్ణ, తండా మస్తాన్ వలి, యాగంటి నరేష్, ఉన్నం మహేష్,గోపాల్, సింగు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.





హాస్టల్ దళిత బాలికల తార్పుడు కేసులో

బీసీ వెల్ఫేర్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేయాలి

జరుగమల్లి వార్డెన్, వంటమనిషి, కామాంధుడు వెంకట్రావును అరెస్టు చేయాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 30)

హాస్టల్ విద్యార్థులని కామాంధుల వద్దకు పంపిస్తున్న జరుగుమల్లి బీసీ హాస్టల్ వార్డెన్ తేరేజమ్మ, వంట మనిషి శారద మరియు కామాంధుడు బొట్టు వెంకట్రావును ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ప్రకారం అరెస్టు చేయాలని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నిర్మల జ్యోతిని సస్పెండ్ చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు జిల్లా ఎస్పీ, కలెక్టర్లను డిమాండ్ చేశారు. బుధవారం ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు మీడియాతో మాట్లాడుతూ బీసీ వెల్ఫేర్ హాస్టల్లో ఉండాల్సిన ఇద్దరు మైనర్ విద్యార్థినులు ఒంగోలు గోపాల్ నగర్ లో డిఆర్డిఏ రిటైర్డ్ ఉద్యోగి వెంకట్రావ్ ఇంటిలో లైంగిక దాడికి గురవడం బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అలసత్వానికి నిదర్శనం అన్నారు. జరుగుమల్లి బీసీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ తేరేజమ్మ, వంట మనిషి శారదలు తమ సంరక్షణలో ఉన్న ఇద్దరు విద్యార్థులను డిఆర్డిఏ రిటైర్డ్ ఉద్యోగి బొట్టు వెంకట్రావు ఇంటికి పంపించి వ్యాపారం చేస్తున్నారన్నారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన ఒక బాలిక కొత్తపల్లి గ్రామానికి చెందిన ఒక బాలిక మరొక బాలిక ను వెంకట్రావ్ ఇంటిలో బలవంతంగా వంట మనిషి శారద ఇంటిలోనికి నెట్టి మనిషి శారద ఇంటిలోనికి నెట్టి తలుపు వేసిందన్నారు. గతంలో కూడా లైంగిక దాడుల ఆరోపణలు ఉన్న బొట్టు వెంకట్రావు హాస్టల్ బాలికల ఇద్దరి పై లైంగిక దాడి చేయబోవుగా ఒకరు తప్పించుకొని ఒకరు తప్పించుకొని బయటికి వచ్చి రోడ్డు మీద పడిపోయి పక్కనున్న వారి ఫోన్ తీసుకొని వారి తల్లికి లైంగిక దాడి గురించి చెప్పారన్నారు. ఒంగోలు అంబేద్కర్ భవన్ దగ్గరలో ఉండే బాలిక తల్లి కొంతమంది మీడియాను తీసుకొని కామాంధుడి నివాసం వద్దకు చేరుకుందన్నారు. జరుగమల్లి హాస్టల్లో ఉండవలసిన ఇద్దరి పదవ తరగతి విద్యార్థినులు మీ ఇంటిలో ఎందుకు ఉన్నారని మీడియా వారు ప్రశ్నించగా వాళ్ల తండ్రి డెత్ సర్టిఫికెట్ కోసం తమ వద్దకు వచ్చారని బొట్టు వెంకట్రావు డిఆర్డిఏ వెలుగు కథ చెప్పాడు అన్నారు. దళిత బాలిక తండ్రి ఇటీవల 20 రోజుల క్రితం మరణించారన్నాడు. కానీ అతని డెత్ సర్టిఫికెట్ను మీడియా కెమెరామెన్ ఒకరు బాలిక తల్లికి ఇప్పిచ్చారన్నారు. ఆ విషయాన్ని మీడియా కెమెరామెన్ కామాంధుడైన బొట్టు వెంకట్రావును ప్రశ్నించాడన్నారు. మంగళవారం రాత్రి ఒంగోలు 150 వసంతాల వేడుకలకు ముస్తాబవుతున్న వేళ కామాంధుడు బొట్టు వెంకట్రావు జరుగుమల్లి ప్రభుత్వ హాస్టల్లో ఉండవలసిన ఇద్దరు విద్యార్థులను పై లైంగిక దాడి చేసి ఒంగోలు వేడుకలకు స్వాగతం పలికాడన్నారు. జైల్లో ఖైదీలు పారిపోకుండా పలు సంరక్షణలు తీసుకుంటున్న ప్రభుత్వం పులులను వేటాడితే అరెస్టు చేస్తున్న, క్రూరమూగమైన పులిని మరొక పులి చంపితే ఫారెస్ట్ రేంజరు బిట్ మాస్టర్, వాచర్లను సస్పెండ్ చేస్తున్న కూటమి ప్రభుత్వం జరుగు మల్లీ ప్రభుత్వ హాస్టల్లో ఉండవలసిన ఇద్దరు మైనర్ విద్యార్థులు కామాంధుడు వెంకట్రావు ఇంటికి పంపించిన జరగమల్లి వార్డెన్ తెరేసమ్మ, వంట మనిషి శారద లను కామాంధుడు వెంకట్రావు తో పాటు పోక్సో, బిఎన్ఎస్ సెక్షన్ లపై అరెస్టు చేయాలని నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. అలాగే తన పరిధిలోని ప్రభుత్వ హాస్టల్లో బాలికలు హాస్టల్ వదిలి 25 కిలోమీటర్లు దూరంలో ఉన్న ఒంగోలు రిటైర్డ్ ఉద్యోగి ఇంటిలో లైంగిక దాడికి గురైన ఘటనతో బాధ్యారాలుగా చేస్తూ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నిర్మల జ్యోతిని సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ రాజా బాబును నాగేందర్రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, మేడికొండ మురళి, మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్ పట్రా బంగారం, దేవరపల్లి గోపి, ఎర్రమోతు నారాయణ, తదితరులు ఉన్నారు.







ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

01.10.26 గురువారం



ధనార్జనకు దూరంగా.. జనసేవకు దగ్గరగా వచ్చి ప్రజల మనసులు గెలిచిన నాయకుడు దామచర్ల

ఒంగోలు గిత్తలాంటి ఎమ్మెల్యే జనార్దన్‌కు పౌరుషం ఎక్కువ

మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 30)

బెంగళూరులో కాంట్రాక్ట్ వర్క్‌తో బిజీగా ఉన్న దామచర్ల జనార్దన్‌ను రాజకీయాల్లోకి రావాలని తానే సూచించానని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు గుర్తుచేశారు. వ్యాపారం, ధనార్జనకు దూరంగా ప్రజాసేవకు దగ్గరై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని దామచర్ల జనార్దన్ పై ప్రశంసల వర్షం కురిపించారు. ఒంగోలు మున్సిపాలిటీ 150 సంవత్సరాల వేడుకల్లో విశిష్ట అతిథిగా పాల్గొన్న వెంకయ్యనాయుడు దామచర్ల రాజకీయ ప్రస్థానాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ప్రజలకు మరింత చేరువ వై నియోజకవర్గ అభివృద్ధినే లక్ష్యంగా చేసుకుని పట్టుదలతో పనిచేస్తున్నారని కొనియాడారు.“ఒంగోలు గిత్తలాంటి జనార్దన్‌కు పౌరుషం ఎక్కువ” అంటూ తనదైన శైలిలో వెంకయ్యనాయుడు ప్రశంసించారు. నియోజకవర్గాన్ని (తరువాయి 4లో...)

మార్కాపురం జిల్లా రెవిన్యూ అధికారిగా ఎం శ్రీదేవి

తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరణ

అధికారుల శుభాకాంక్షలు




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 30)

మార్కాపురం జిల్లా రెవిన్యూ అధికారిగా ఎం శ్రీదేవి బుధవారం బాధ్యతలు చేపట్టారు. కలెక్టరేట్‌లోని ఆమె ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఏలూరు జిల్లా రెవిన్యూ అధికారిగా పనిచేస్తూ బదిలీ పై మార్కాపురం జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బంది, పలువురు తహసిల్దారులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ను నూతన జిల్లా రెవిన్యూ అధికారి ఎం శ్రీదేవి మర్యాదపూర్వకంగా కలిశారు.

ఒంగోలు వైభవానికి నాటి తీపి గుర్తులే సాక్ష్యం

‘ఒంగోలు ఉత్సవం’లో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 30)

ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా స్థానిక మినీ స్టేడియంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ‘ఒంగోలు ఉత్సవం’ కార్యక్రమంలో భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ప్రసంగిస్తూ, ఒంగోలు నగరంతో తనకున్న సుదీర్ఘమైన, పేగుబంధం లాంటి ప్రత్యేక అనుబంధాన్ని ఆత్మీయంగా గుర్తుచేసుకున్నారు. ఒంగోలు చారిత్రక



నేపథ్యాన్ని, పూర్వీకుల వైభవాన్ని భావితరాలకు అందించడానికి రేగొండ మల్లికార్జునరావు రచించిన ప్రత్యేక పుస్తకం ఎంతో ఆసక్తికరంగా ఉందని, ప్రజలందరూ దీనిని చదివి మన మూలాలను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.

రాజకీయ జన్మనిచ్చిన గడ్డ
ధనబలం కాక గుణబలమే ముఖ్యం

తన రాజకీయ ప్రస్థానం 1977లో ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం నుంచే ప్రారంభమైందని వెంకయ్యనాయుడు తెలిపారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ఒక సాధారణ రైతు కుటుంబానికి చెందిన యువకుడిగా తనను ఇక్కడి ప్రజలు గుండెల్లో పెట్టుకుని ఆదరించారని గుర్తుచేసుకున్నారు. నాటి ఎన్నికల్లో ప్రజలే స్వచ్ఛందంగా తన వెంట నడిచి, జీపు యాత్రలో రూ.200, రూ.300 చొప్పున నిధులు ఇచ్చి ధన వర్షం కురిపించారని, ఆనాడు రూపాయి కూడా అవినీతికి తావులేకుండా రాజకీయాలు చేశానని చెప్పారు. నేటి రాజకీయాల్లో ధన ప్రభావం, కుల ప్రాంత భేదాలు ఎక్కువవుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన వ్యక్తిత్వం, సామర్థ్యం, నడవడిక ప్రాతిపదికగానే ప్రజలు తమ నాయకులను ఎన్నుకోవాలని హితవు పలికారు. నాటి సిద్ధాంత రాజకీయాలు, కష్టపడే మనస్తత్వమే తదనంతర కాలంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ, అద్వానీ లాంటి అగ్రనేతల మధ్య కూర్చుని పనిచేసే అవకాశాన్ని, దేశంలోనే రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవిని అందించిందని పేర్కొన్నారు.

ఎమర్జెన్సీ జైలు జీవితం
లాయర్ కోటు నుంచి ప్రజా సేవకుడి వైపు

చిన్నతనంలోనే తల్లిని కోల్పోయిన తాను సాధారణ విద్యార్థి నాయకుడిగా ఎదిగానని శ్రీ వెంకయ్యనాయుడు తెలిపారు. తల్లి కోరిక మేరకు లాయర్ కావాలని కోర్సు పూర్తి చేసినప్పటికీ, జయప్రకాష్ నారాయణ గారి సంపూర్ణ క్రాంతి ఉద్యమంలో పాల్గొనడం వల్ల ఎమర్జెన్సీ కాలంలో 17 నెలల 25 రోజుల పాటు జైలు శిక్ష అనుభవించాల్సి వచ్చిందని గుర్తు చేసుకున్నారు. ఇందిరా గాంధీ గారు ఆనాడు జైల్లో పెట్టడం వల్లే తాను లాయర్ నల్లకోటు వదిలి, ప్రజాసేవకుడిగా తెల్ల చొక్కా, తెల్ల పంచె వేసుకుని నిత్యం ప్రజల్లో ఉండే భాగ్యం కలిగిందని చమత్కరించారు. ప్రజా జీవితంలో క్రమశిక్షణతో ఇష్టపడి కష్టపడి పనిచేస్తే ఏనాడూ నష్టం జరగదని, నేటి యువత ఈ లక్షణాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఒంగోలు గిత్త జాతి పరిరక్షణ
పల్లెల వికాసమే దేశ వికాసం

ప్రపంచ ప్రసిద్ధి చెందిన ‘ఒంగోలు గిత్త’ జాతి విశిష్టతను, దాని పౌరుషాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు. విదేశాల్లో మన జాతి పశువులను తీసుకెళ్లి (తరువాయి 4లో...)





ఎమ్మెల్యే ఏలూరి కార్యాలయంలో ‘ప్యారడైజ్’ సందడి

హీరో నాని రాకతో కళకళలాడిన పర్చూరు

తాతపూడి నుంచి బైక్ ర్యాలీ.. బాణాసంచా మోతలతో స్వాగతం

పారడైజ్ బృందానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి

ఘనంగా సత్కరించిన నేతలు, క్యాంపు కార్యాలయ ప్రతినిధులు



(షణ్ముఖ వెలుగు, మార్టూరు, సెప్టెంబర్ 30)

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయం బుధవారం సినీ సందడితో కళకళలాడింది. ‘ప్యారడైజ్‘ చిత్ర బృందం హీరో నానితో కలిసి కార్యాలయాన్ని సందర్శించడంతో పరిసరాలన్నీ అభిమానుల కోలాహలంతో మార్మోగాయి.చిత్ర బృందం రాక సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నాని అభిమానులు ఘన స్వాగతం పలికారు. తాతపూడి సెంటర్ నుంచి క్యాంపు కార్యాలయం వరకు నాయకులు, అభిమానులు ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీగా తోడ్కొని వచ్చారు. కార్యాలయం వద్దకు చేరుకోగానే అభిమానులు బాణాసంచా కాల్చి స్వాగతం పలకడంతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది.హీరో నానితోపాటు నిర్మాత చెరుకూరి సుధాకర్, చిత్ర బృందం క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయం ఆతిథ్యమిచ్చింది. తొలుత పూల బొకేలు అందజేసి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఏలూరి చిత్ర బృందాన్ని ఆత్మీయంగా పలకరించి ‘ప్యారడైజ్‘ ఘన విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ నాయకులు, క్యాంపు కార్యాలయ ప్రతినిధులు (తరువాయి 4లో...)

కనిగిరి సిడిపిఓ సస్పెండ్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 30)

కనిగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పి సరోజిని పై సస్పెన్షన్ వేటు పడింది. ఆ మేరకు ఆ శాఖ ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కనిగిరి ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణలో అలసత్వం వహించిందన్న ఆరోపణల పై ఆమెను సస్పెండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పని చేసే సిబ్బంది పై అజమాయిషీ చేయలేక సెంటర్‌ల నిర్వహణ లోప భూయిష్టంగా ఉందని ఆ శాఖ ఉన్నతాధికారులు గుర్తించారు. కనిగిరి ప్రాజెక్టులో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు పై పలు సందర్భాల్లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తీవ్ర అసహనం చేసిన పరిస్థితులు కూడా ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సిడిపిఓ సరోజిని పై వేటు వేశారు. ప్రస్తుతం ఇన్‌ఛార్జి సిడిపిఓ గా ప్రాజెక్టు పరిధిలో పని చేసే సీనియర్ సూపర్‌వైజర్ గోళ్ళ పద్మజకు బాధ్యతలు అప్పగించారు. వీలైనంత త్వరలో వెలిగండ్ల ప్రాజెక్టు సిడిపిఓకు కనిగిరి ప్రాజెక్టు బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయి.

ఒంగోలు వైభవానికి నాటి తీపి గుర్తులే సాక్ష్యం

కొత్త బ్రీడ్స్ తయారుచేస్తుంటే, మన మాతృభూమిలో వాటిని కాపాడుకోవడంలో నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు. అలాగే తాను కేంద్ర గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖల మంత్రిగా ఉన్నప్పుడు 'పల్లె పల్లెకు పక్కా రోడ్డు' ఉండాలని పట్టుబట్టి 'ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన' ను వాజ్‌పేయీ ద్వారా ప్రారంభంపజేశానని వివరించారు. గ్రామానికి రోడ్డు లేకపోతే డాక్టర్, ట్రాక్టర్, అభివృద్ధి ఏదీ రావని, పల్లెలు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మి పనిచేశానని తెలిపారు.

ప్రకృతి పరిరక్షణ
సమన్వయంతోనే సమగ్ర అభివృద్ధి

ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను, పరిశుభ్రతను జీవన విధానంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. చెరువులు, కాలువలు, రోడ్ల ఆక్రమణలకు దూరంగా ఉండాలని కోరారు. సన్మానాలు, శాలువాలు కప్పడం కంటే ఆడంబరాలు తగ్గించి ప్రేమతో గౌరవించుకోవడం ముఖ్యమని సూచించారు. "ప్రకృతిని మనం ప్రేమిస్తే-ప్రకృతి మనల్ని రక్షిస్తుంది" అనే సూత్రాన్ని పాటిస్తేనే సమాజం ఆరోగ్యకరంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్, కమిషనర్లు సమన్వయంతో పనిచేస్తే ఏ నగరమైనా ఊహించని రీతిలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. నేడు భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని, ప్రపంచ ప్రసిద్ధ ఐటీ సంస్థలకు తెలుగువారే సీఈఓలుగా నాయకత్వం వహించడం మన నేల తెలివితేటలకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ 150 ఏళ్ల చరిత్రతోపాటు రానున్న కాలంలో ఒంగోలు భవిష్యత్తును నిర్మించాలి. నగరాభివృద్ధి అంటే ఎత్తైన భవనాలు, రహదారులే కాదు, ప్రజలకు అవసరమైన తాగునీరు, పారిశుధ్యం, గృహవసతి, ఆరోగ్యం, పౌర సదుపాయాలు అందించినపుడే అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. ప్రజల భాగస్వామ్యమే నగరాభివృద్ధికి అసలైన బలం. ఒంగోలు అభివృద్ధి ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడి పై బాధ్యత ఉందన్నారు. స్వచ్ఛ భారత్, అమృత్ 2.0, పీఎం గ్రామీన్ సడక్ ఆవాస్ యోజనతో పట్టణ జీవన ప్రమాణాల మెరుగుదలకు అవాకాశం ఏర్పడుతుందన్నారు. యువత విద్య, విజ్ఞానం, సాంకేతికతలో పోటీపడి రాణించడమే కాకుండా భాష, సంస్కృతి, ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాల్సినవ అవసరం ఉందన్నారు. పర్యావరణం, ప్రజా ఆస్తులు, సామాజిక ఐకత్య ప్రతి పౌరుడి బాధ్యత. ఒకే రోజు భారీ సుమారు ఎనభై వేల గృహాల నుండి తడి చెత్త, పొడి చెత్త వేరుచేసే పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టి ప్రపంచ రికార్డులో నమోదు చేయించడం అభినందనీయమన్నారు. ఒంగోలు అభివృద్ధికి సేవలందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు, స్వచ్ఛంద సంస్థలు, పౌరుల సేవలను విస్మరించ కూడదన్నారు. గత వైభవాన్ని గౌరవిస్తూ వర్తమాన బాధ్యతను నిర్వర్తిస్తూ భవిష్యత్తును సంకల్పంతో నిర్మించాలి.

ఒంగోలులో జల వనరుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

గతంలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, ఇళ్లు, మౌలిక వసతులు, అడవుల అభివృద్ధి వంటి అంశాల్లో ఎన్నో పరిమితులు ఉండేవని. ప్రస్తుతం అభివృద్ధికి అనేక అవకాశాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఒంగోలు నగరం అభివృద్ధి, సౌభాగ్యం, సాంస్కృతిక వైభవంతో శతాబ్దాల పాటు విరాజిల్లాలి అని ఆకాంక్షించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో ఒంగోలును 'వికసిత ఒంగోలు'గా తీర్చిదిద్దాలి తద్వారా వికసిత ఒంగోలు ద్వారా వికసిత ఆంధ్రప్రదేశ్‌కు పునాది వేయాలన్నారు. వికసిత ఆంధ్రప్రదేశ్ సాధనతో వికసిత భారత నిర్మాణానికి దోహదపడాలి ఇందుకోసం అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. రాజ్యసభ సభ్యులు బాష్యం రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో పలు హోదాలు నిర్వర్తించి అనంతరం ఉపరాష్ట్రపతి గా విధులు నిర్వహించిన ముప్పవరపు వెంకయ్య నాయుడు ఆదర్శనీయుదని కొనియాడారు. ఒంగోలుకు ఒక ప్రత్యేకమైన చరిత్ర, గుర్తింపు ఉన్నాయన్నారు. 1876 సెప్టెంబర్ 30న ఒంగోలు మున్సిపాలిటిగా ఉంటూ నేడు కార్పోరేషన్‌గా ఏర్పడడటం ఒక చరిత్ర అని అన్నారు. ఒంగోలు జిల్లా ప్రతిభకు కొదవలేదని, ఒంగోలు గిత్తకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. రాష్ట్ర ఇందన శాఖ మంత్రి గొట్టి పాటి రవికుమార్ మాట్లాడుతూ ఘన చరిత్ర ఒంగోలు సొంతమని, ఎంతో మంది పోరాట యోధులు, కవులు , ప్రముఖులు ఉన్నారన్నారు. ఒకప్పుడు నెల్లూరు జిల్లాలో ఒంగోలు భాగమని తడుపారు జిల్లా ఏర్పడి కార్పోరేషన్ స్థాయికి ఎదిగిందన్నారు. అద్దంకి రాజుల పాలనలో పలు శాసనాలలో ఒంగోలు ప్రస్తావన ఉందన్నారు. ఒకే రోజు చాల మొత్తంలో చెత్త సేకరణ ద్వారా ప్రపంచ రికార్డ్ సొంతం చేసుకోవడం గొప్ప విషయమన్నారు. ఉప రాష్ట్రపతి యం వెంకయ్య నాయుడు గొప్ప వ్యక్తీ, మంచి నేత, అభివృద్ధి ప్రధాత అని కొనియాడారు. రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖామంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ 150 సంవత్సర సంబరాలు నిర్వహించుకోవడం విశేషమన్నారు. ఒంగోలులో పుట్టి ఒంగోలు వాసిగా నేడు గవర్నర్ హోదాలో ఈ కార్యాక్రమానికి హాజరైన కంభంపాటి హరిబాబుకి అభినందనలు తెలియ చేస్తూ ఒంగోలు ఘనతను ప్రపంచానికి తెలియ చెప్పిన ఘనత స్థానిక శాసన సభ్యుడు దామచర్ల జనార్ధన్ అని కొనియాడారు. 150 సంవత్సారాల గుర్తుగా ఒకే రోజు 150 మెడికల్ క్యాపులు నిర్వహించడం విశేషమన్నారు. ఒంగోలు విద్యా, విద్య రంగంలో విరాజిల్లుతున్నదన్నారు. శక్తి సామర్థ్యాలకు ప్రతీక ఒంగోలు గిత్త అని అన్నారు. ఒంగోలు మరింత ముందు పదంలో ఉండాలన్నారు. పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి ద్వారా రాజకీయాలలోకి రావడం జరిగిందన్నారు. ఈ రోజు వేడుకలు నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. అమృత్ 1.0 కార్యక్రమ ప్రధాత వెంకయ్యనాయుడని కొనియాడారు. కేంద్రమంత్రిగా అధిక సంఖ్యలో తిడ్కో గృహాలను కట్టించారన్నారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ ఒంగోలుకు బిపిసియల్, ఇండోసోల్ వంటి భారీ పరిశ్రమలు రానున్నాయని, తద్వారా ఉపాటి అవకాశాలు ఏర్పదతాయాన్నారు. అదే విధంగా కొత్తపట్నం హార్బర్, రిలియన్స్ వారి బయోగాస్ ప్లాంట్, రామాయ పట్నం పోర్టు ఏర్పాటు జరుగుతున్నాయన్నారు.

ఒంగోలు మరో మెట్రోపాలిటన్ సిటిగా రూపాంతరం చెందుతుందని ఆశా భావం వ్యక్తం చేసారు. స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ ఒంగోలు మున్సిపాలిటి ఏర్పడి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. మాజీ ఉప రాష్ట్రపతి యం వెంకయ్య నాయుడు పద్మ విభూషణ్ బిరుదు పొందారన్నారు. వారు కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో టిడ్కో గృహాలను మంజూరు చేశారన్నారు.

ఈ తరం వారికి తెలిసేలా 20 మంది ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒంగోలు ఖ్యాతిని దేశ విదేశాలకు తెలిసేలా గెలాక్సి గ్రానైట్ చేసిందన్నారు. ఆరు వేల టిడ్కో గృహాలు త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయాణరెడ్డి, సాంస్కృతిక శాఖ చైర్ పర్సన్ తేజస్వి, పలువురు శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, విజయకుమార్, ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు, పలువురు ఎమ్మెల్యేలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, మైనార్టీ వ్యవహారాల సలహాదారులు ఎంఏ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భాగా పలువురు ప్రముఖులను సత్కరించారు. తొలుత పలువురు విదార్థినీ, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

రూ.1.90 కోట్లతో తారు రోడ్డుకు శంకుస్థాపన చేసిన గూడూరి ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, సెప్టంబర్ 30)

యర్రగొండపాలెం మండలం గంగపాలెం, నరసాయపాలెం పంచాయతీలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా నరసాయపాలెం నుండి గంగపాలెం వరకు రూ.1.90 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించనున్న తారు రోడ్డుకు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు రూ.26.40 కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, తారు రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల సమస్యలతో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. పల్లెల్లో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, ఇతర మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల టిడిపి అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డి, గంగపాలెం, నరసాయపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ధనార్జనకు దూరంగా.. జనసేవకు దగ్గరగా వచ్చి ప్రజల మనసులు గెలిచిన నాయకుడు దామచర్ల

అభివృద్ధిలో ముందువరుసలో నిలపాలనే తపనతో దామచర్ల పనిచేస్తున్నారని అభినందించారు. వ్యాపారం నుంచి రాజకీయాల్లోకి.. సంపాదన నుంచి ప్రజాసేవ వైపు.. అక్కడి నుంచి అభివృద్ధి బాటలో కొత్త ఒంగోలు వైపు దామచర్ల జనార్ధన్ అడుగులు వేస్తున్నారని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే ఏలూరి కార్యాలయంలో 'ప్యారడైజ్' సందడి

పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేశారు.తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతోపాటు నాని అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావడంతో క్యాంపు కార్యాలయం కిక్కిరిసిపోయింది. హీరోను దగ్గర నుంచి చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా అభిమానులు తండోపతండాలుగా వచ్చారు. కార్యాలయం ఆవరణ అంతా జనసంద్రోహంతో నిండిపోయింది.అభిమానుల ఉత్సాహాన్ని చూసిన నాని, కార్యాలయం భవనంపై నుంచి వారికి అభివాదం చేశారు. దీంతో అభిమానులు హర్షధ్వానాలతో హోరెత్తించారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరిన నాని, కారు ఓపెన్ టాప్‌పై నుంచి చేతులు ఊపుతూ అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. సినీ ప్రముఖుల రాకతో రోజంతా క్యాంపు కార్యాలయం సందడిగా మారింది.



'పారడైజ్' చిత్రబృందానికి ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు : 'పారడైజ్' చిత్రబృందానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సినిమా విజయం కేవలం బాక్సాఫీస్ విజయమే కాదని.. ఒక ఆలోచనపై నమ్మకం, చిత్రబృందం కష్టానికి లభించిన గుర్తింపు, ప్రేక్షకుల ఆదరణకు ప్రతిఫలమని పేర్కొన్నారు.తెలుగు సినీ పరిశ్రమలో తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో నాని, మంచి కథలను నమ్మి ప్రోత్సహిస్తున్న నిర్మాత చెరుకూరి సుధాకర్, సృజనాత్మకతతో చిత్రానికి ప్రత్యేక రూపాన్ని అందించిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో పాటు నటీనటులు, సాంకేతిక నిపుణులు, మొత్తం చిత్రబృందాన్ని ఏలూరి అభినందించారు.'పారడైజ్' విజయం చిత్రబృందం సమిష్టి కృషి, అంకితభావానికి నిదర్శనమన్నారు. తెలుగు సినిమా స్థాయిని మరింత ఉన్నతంగా తీసుకెళ్లేలా కొత్త కథలు, కొత్త ఆలోచనలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. బుధవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన 'పారడైజ్' చిత్రబృందానికి ఆయన ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాని, నిర్మాత సుధాకర్, దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో పాటు చిత్రబృందానికి మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

బంగారు భవిష్యత్ నిర్మాణానికి ఒంగోలు ప్రజలు పునరంకితం కావాలి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 30)

గత వైభవాన్ని గుర్తుచేసుకుంటూ, వర్తమానాన్ని గౌరవిస్తూ, బంగారు భవిష్యత్తు నిర్మాణానికి ఒంగోలు ప్రజలు పునరంకితం కావాలని పలువురు ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. మహనీయుల స్ఫూర్తితో సమిష్టిగా ముందుకు సాగాలన్నారు. బుధవారం స్థానిక మినీ స్టేడియంలో జరిగిన 'ఒంగోలు ఉత్సవం' ముగింపు వేడుకల్లో కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు (ఒంగోలు), ఇంటూరి నాగేశ్వరరావు (కందుకూరు), ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట), నరేంద్ర వర్మ (బాపట్ల), ఎం మాలకొండయ్య (చీరాల), ఉగ్ర నరసింహారెడ్డి (కనిగిరి), ముత్తుమల అశోక్‌రెడ్డి (గిద్దలూరు), కందుల నారాయణరెడ్డి (మార్కాపురం), ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, పిడిసిసి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక కమిషన్ చైర్ పర్సన్ పొడపాటి తేజస్విని, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర, ఎర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాల టిడిపి ఇన్చార్జులు గూడూరి ఎరిక్షన్ బాబు, గొట్టిపాటి లక్ష్మి, ఇతర ప్రముఖులు పాల్గొని ఒంగోలు మున్సిపాలిటీ ప్రజలకు శతాబ్దిన్నర వేడుకల శుభాకాంక్షలు తెలిపారు.

గిత్తల ప్రదర్శనకు ప్రశంస బుక్ ఆఫ్ రికార్డ్స్ జాయింట్ సెక్రటరీ ఉల్లాజీ ఎలియాజర్, అబ్జర్వర్ నియామత్ ఈ కార్యక్రమంలో పాల్గొని రికార్డు స్థాయిలో ఒంగోలు గిత్తల ప్రదర్శనకు గాను ప్రశంసా పత్రం అందించారు.







సాంస్కృతిక కనువిందు

150 ఏళ్ల ఒంగోలు మున్సిపాలిటీ వైభవాన్ని తెలుపుతూ 150 మంది విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. వివిధ రాష్ట్రాల సాంస్కృతిక నృత్యాలను మిళితం చేసి దేశ సమగ్రతను చాటి చెప్పేలా ప్రదర్శించిన నృత్యానికి కరతాళ ధ్వనులు మార్మోగాయి. లేజర్ షో డాన్సులు, లైవ్ బ్యాండు ప్రజలను మంత్రముగ్ధులను చేశాయి.











తెనాలి దళిత యువకుల పై కూటమి ప్రభుత్వ పోలీస్ కేసు కొట్టివేత

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 30)

తెనాలి దళిత యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సీఐ రాములు నాయక్, ఎస్ఐ రమేష్‌లను అరెస్టు చేయాలిలి తెనాలిలో దళిత యువకులు పోలీసుల పై హత్యాయత్నం చేశారని నలుగురు దళిత యువకుల పై కూటమి ప్రభుత్వం పెట్టిన తప్పుడు పోలీస్ కేసును గుంటూరు కోర్టు కొట్టివేయటం హర్షనీయమని దళిత యువకులను నడిరోడ్డులో బహిరంగంగా థర్డ్ డిగ్రీ చేసిన తెనాలి సీఐ రాములు నాయక్, ఎస్ఐ రమేష్, కానిస్టేబుల్ మురళిలను ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ప్రకారం అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. బుధవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ముందు నాగేంద్రరావు మాట్లాడుతూ తెనాలి వన్ టౌన్ కు చెందిన కానిస్టేబుల్ కన్నా చిరంజీవిని 2025 వ సంవత్సరం ఏప్రిల్ 24వ తేదీన డ్యూటీకి వస్తుండగా ఐయితా నగరకు చెందిన నలుగురు యువకులు హత్యాయత్నం చేశారని కూటమీ ప్రభుత్వం పోలీసులు తప్పుడు కేసు బనాయించి నలుగురు దళిత యువకులను నడిరోడ్డుపై పోలీసు లాఠీలతో ఆటవికంగా కొట్టారన్నారు. తెనాలి ఐతానగర్ కు చెందిన దళిత యువకులపై స్థానిక తెలుగుదేశం నాయకులు కక్ష కట్టి పోలీస్ గంజాయి అక్రమ దందాలో భాగంగానే వీరిని కొట్టి మిగతా దళితులను భయభ్రాంతులకు గురిచేసారన్నారు. హత్యలు, హత్యాచారాలు కోట్ల రూపాయల వైట్ కలర్ ఆన్లైన్ దోపిడీ చేసే వాళ్లను కూడా చట్ట ప్రకారం కోర్టుల్లో ప్రవేశపెట్టే పోలీసులు కేవలం దళితులైనందునే ఈ నలుగురిపై అమానుష ఖాకీ కిరాతక దాడి చేశారన్నారు. దళిత యువకులపై దాడి ఘటనకు సూత్రధారి తెనాలి జనసేన ఎమ్మెల్యే నాదెండ్ల



మనోహర్ అని నాదెండ్ల మనోహర్ కనుసన్న లోనే దళిత యువకులపై పట్టపగలు పోలీస్ పాశవిక దాడి జరిగిందన్నారు. దళిత యువకులపై దాడుల్లో ఆంధ్రప్రదేశ్, బీహార్, మణిపూర్ లాంటి రాష్ట్రాలను మించిపోయిందన్నారు. చైతన్యవంతులైన తెనాలి ఐతానగర్, కారంచేడు, చుండూరు లాంటి దళిత మారనకాండలకు వ్యతిరేకంగా సాగిన పోరులో అగ్రభాగాన ఉందన్నారు. దళిత చైతన్యాన్ని సహించలేక నాదెండ్ల మనోహర్ పోలీసులను ఉసిగొలిపి దళిత యువకులపై థర్డ్ డిగ్రీ చేయించాడన్నారు. దళిత మానవ హక్కుల ఉల్లంఘన పై అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువిత్తయన్నారు. దళిత హోంమంత్రి అనిత తెనాలి దళిత యువకులను పోలీసులు కొడితే తప్పేంటని ప్రశ్నించి తన రాజ్యాంగ పరిజ్ఞానాన్ని మేధస్సును దళితులపై కూటమి ప్రభుత్వ కుల వివక్షను అక్కస్సును బహిరంగ పరిచారన్నారు. ఈ క్రమంలో తెనాలిలో దళిత యువకులపై పోలీసు దాష్టీకానికి హైకోర్టులో కేసు వేయడం జరిగింది. మానవ హక్కుల కమిషన్ను కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ క్రమంలో సెప్టెంబర్ 29వ తేదీ దళిత యువకులపై కూటమి ప్రభుత్వం పోలీసులచే పెట్టిన అక్రమ కేసును గుంటూరు కోర్టు కొట్టివేయటం అభినందనీయమని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. ఈ క్రమంలో తెనాలి దళిత యువకులపై లాఠీలతో కొట్టి వీరంగం చేసిన ధర్మాన్ని నాలుగు పాదాలమీద నడిపించే చట్టాన్ని చట్ట వ్యతిరేకంగా అమలు చేసే కామాంధుడైన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాములు నాయక్, తనను మోసం చేసి శారీరకంగా అత్యాచారం చేశాడని ఒక వివాహిత మహిళ ముందు వాపోయిందన్నారు. అందుకు సంబంధించిన శృంగార వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయిందన్నారు. అలాగే తెనాలి దళిత యువకులపై సీఐ,ఎస్ఐ లతోపాటు దాడి చేసిన కమ్మని కానిస్టేబుల్ మురళి తెనాలి దళిత యువకులపై దాడి చేసిన ఉత్సాహంతో తాడికొండ పోలీస్ స్టేషన్లో చీకటి గోపి అను మాల యువకుడిని ఈనెల 1వ తేదీన కొట్టి అతని చావుకు కారకుడై పోలీసు రికార్డు బ్రేక్ చేశాడన్నారు. కావున భారతీయ న్యాయ సురక్ష సంహిత అను బిజెపి ప్రభుత్వం తెచ్చిన నేర విచారణ విధానాలకు తూట్లు పొడుస్తూ దళితుల్ని లాకప్ డెత్ చేస్తూ నడిరోడ్డుపై దళిత యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తూ దళిత జాతిని భయభ్రాంతులకు గురి చేస్తున్న సిఐ రాములు నాయక్, ఎస్సై రమేష్, కానిస్టేబుల్ మురళి తాడికొండ సీఐ ఉమేష్ తదితరులను అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, మేడికొండ మురళి, గోగులమూడి రంజిత్, గోపి, తదితరులు ఉన్నారు.

నూతన ఎస్పీ పంకజ్ కుమార్ మీనాను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టంబర్ 30)

మార్కాపురం పట్టణంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతనంగా నియమితులైన మార్కాపురం జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా ను గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేసి, మార్కాపురం జిల్లాలో శాంతిభద్రతలు, ప్రజా సమస్యలు, తదితర అంశాల పై స్నేహపూర్వకంగా చర్చించారు.

కార్మికుల సమస్యలపై నిరసన



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 30)

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి, నగర పంచాయతీ మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షులు బండి కోటేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు 12 పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని డిఎ, మధ్యంతర భృతి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచాలని కోరారు. నగర పంచాయతీ మున్సిపల్ కార్మికులు, వైద్య ఆరోగ్యశాఖలో హెల్త్ మిషన్ వంటి ప్రభుత్వ పథకాల్లో ఆప్కాస్, అవుట్ కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ఎంటీఎస్ అమలు చేయాలని రెగ్యులర్ చేయాలన్నారు. ప్రభుత్వ శాఖలు షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల పనిచేస్తున్న లక్షలాది మంది కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పుల మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న ఉత్తర్వులను అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నాగేంద్రమ్మ, అంజమ్మ, పోలేరమ్మ, లింగమ్మ, స్వరూప, లీల, చిన్నక్క, ప్రభావతి, రాజమ్మ, సుబ్బారావు, అంకిత్, ఏడుకొండలు, కార్మికులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ పంకజ్‌కుమార్ మీనాను కలిసిన జనసేన నాయకులు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టంబర్ 30)

మార్కాపురం జిల్లా నూతన ఎస్పీ పంకజ్ కుమార్ మీనాను మార్కాపురం జిల్లా జనసేన పార్టీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా జనసేన నాయకులు ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో ఎస్పీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కాపురం ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలు, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు ఇమ్మడి కాశీనాథ్ తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీతో చర్చించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, సిరిగిరి శ్రీనివాసరావు, ఉమ్మడి రవీంద్ర, పిన్నబోయిన శ్రీనివాసులు, కంభం వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతమైన సేవలతో ఉద్యోగుల గుండెల్లో నిలిచిన టి నరసింహారెడ్డి

పదవీ విరమణ పొందిన బద్వేల్ తాలూకా ఉద్యోగుల సంఘ అధ్యక్షుడికి ఘన సత్కారం

నూతన తాలూకా అధ్యక్షుడిగా, జెఎసి చైర్మన్‌గా ఆర్ అమరనాథ్‌రెడ్డి నియామకం



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 30)

తన సుదీర్ఘ అధికారిక సేవా కాలంలో ఎటువంటి మచ్చ లేకుండా, విధుల నిర్వహణలో అత్యంత నిష్ఠాప్రతిష్ఠలు పొందిన బద్వేల్ తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు, జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ టి నరసింహారెడ్డి సెప్టెంబర్ 30న పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనను దుశ్శాలువాతో కప్పి, పూలమాలలు వేసి ఉద్యోగ సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు ఘనంగా సత్కరించారు. కడప జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు, జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ బలపనూరు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన.ఈ కార్యక్రమంలో, నరసింహా రెడ్డి సర్వీసులో అందించిన అసమాన సేవలను కొనియాడారు.ఉద్యోగుల సంక్షేమానికి, సంఘ అభివృద్ధికి ఆయన అహరహం శ్రమించారని నాయకులు కొనియాడారు.





నూతన కార్యవర్గ ఎన్నిక:

టి. నరసింహా రెడ్డి పదవీ విరమణ తదనంతరం, ఎన్నికల సలహాదారుగా వ్యవహరించిన జిల్లా కోశాధికారి టి. శ్రీనివాసులు సూచనలతో నూతన బాధ్యతలను ప్రకటించారు. బద్వేల్ తాలూకా నూతన అధ్యక్షుడిగా, జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్‌గా ఆర్. అమరనాథ్ రెడ్డిని నియమించారు. అదే విధంగా కార్యవర్గంలోని ఇతర స్థానాలకు ఏకగ్రీవ నియామకాలు జరిగాయి. ఉపాధ్యక్షులు పి మధుసూధనరెడ్డి, టిఎన్ఎస్ కృష్ణ శర్మ, మహిళా విభాగం నుంచి లక్ష్మి నరసమ్మ, సహ కార్యదర్శులు కె వెంకటేశ్వర్లు, ఓ శారదమ్మ, చంద్రకళలు ఎన్నికయ్యారు. ఈ ఘన సన్మాన కార్యక్రమానికి వైద్యాధికారులు రాజేష్ కుమార్, మురళీకృష్ణ, శ్రీనివాసులు, శరత్ చంద్ర, ఉపాధ్యాయ సంఘ నాయకులు మాధన విజయకుమార్, ఓబుల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షులు జి వి సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శేషాద్రి, జిల్లా సహ కార్యదర్శి డి పద్మనాభం, పి శైలేశ్వర రెడ్డి, గౌరవ అధ్యక్షులు సాదు వెంకటేశ్వర్లు, కార్యదర్శి వి. శివరామి రెడ్డి, కోశాధికారి కె. రమణ, ఎమ్. శ్రీనివాసరెడ్డి, డాక్టర్ వాసుదేవారెడ్డి, కొప్పు శ్రీరాములు, మహిళా ఉద్యోగులు, కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

కార్మికులు పనితో పాటు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టంబర్ 30)

పారిశుధ్య కార్మికులు పనితో పాటు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పారిశుధ్య కార్మికుల ఆరోగ్య సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ అన్నారు. బుధవారం కనిగిరి పురపాలకసంఘము ఆధ్వర్యంలో మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ ఆదేశాలతో సఫాయి మిత్ర సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ





సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పట్టణాలు సౌభాగ్యంగా ఉంటాయన్నారు. శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో మునిసిపల్ కార్మికులకు ప్రభుత్వ వైద్య సిబ్బంది ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం బాగుండాలని వారు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. కార్మికుల ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు నిర్వహించుకుని వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలన్నారు. సుమారు 120 మందికి బి.పి. షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫణికుమార్, హెల్త్ అసిస్టెంట్ చేన్నకేశవులు, భాస్కర్, మునిసిపల్ సిబ్బంది సాయి కృష్ణ, పుట్టా సుబ్రహ్మణ్యం, అర్బన్ కేంద్రాల వైద్య సిబ్బంది, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా జ్ఞాపిక అందుకున్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టంబర్ 30)

ఒంగోలు 150 సంవత్సరాల చారిత్రక వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఒంగోలులోని ఆనంద్ మినీ స్టేడియంలో జరుగుతున్న వేడుకలకు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, ఒడిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎండి అహ్మద్ షరీఫ్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ, స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అతిథిగా పాల్గొని వెంకయ్య నాయుడు చేతుల మీదుగా జ్ఞాపిక అందుకున్నారు. అంతకుముందు ఒంగోలు చారిత్రక వైభవం, సంస్కృతి, అభివృద్ధికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్‌ను నేతలు తిలకించారు.









క్రీడా మైదానానికి కొత్త రూపం
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రక్షాళన



(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 30)
కంభం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానాన్ని ప్రక్షాళన చేశారు. క్లబ్ మాజీ అధ్యక్షుడు, ఆర్యవైశ్య ప్రముఖుడు లయన్ తన్నీరు బాల రంగారావు ఆర్థిక సౌజన్యంతో జేసీబీ యంత్రం సహాయంతో చిల్ల చెట్లతో నిండి, అపరిశుభ్రంగా ఉన్న కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానాన్ని శుభ్రం చేయించారు. ముఖ్యంగా ఆర్సీఎం చర్చి వైపు అధ్వానంగా ఉన్న ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రపరిచి, భవిష్యత్తులో అక్కడ చెట్లను నాటి చిన్నారులు ఆడుకునేందుకు వీలుగా పార్కు తరహాలో అభివృద్ధి చేయనున్నట్లు బాల రంగారావు తెలిపారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆటలు ఆడుకునేందుకు అనువైన ప్రదేశాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ సభ్యులు మాజీ జడ్పీటీసీ జాకీర్ హుస్సేన్, కార్యదర్శి మహబూబ్ బేగ్, పేర్లి గుండయ్య, హజరత్ గూడెం మాజీ సర్పంచ్ మహబూబ్ పీరా, ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సంపంగి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొని పర్యవేక్షించారు.

రూ.26.40 కోట్లతో గ్రామీణ రోడ్లకు మహర్థశ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 30)
వికసిత్ భారత్ నిధులతో గ్రామీణ రోడ్లకు మహర్థశ పట్టనుంది. గ్రామాలను కలుపుతూ ఉన్న లింకు రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రోడ్ల అభివృద్ధికి రూ.26.40 కోట్లు నిధులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ఎం విజయసునీత ఉత్తర్వులు జారీ చేశారు. అడుగుకో గుంతతో అవస్థలు పడుతున్న గ్రామీణ ప్రజలకు వికసిత్ భారత్ నిధులతో తారు రోడ్లతో పాటు సిసి రోడ్లు కూడా నిర్మించనున్నారు. వెలిగండ్ల మండలంలో కంకణంపాడు నుండి చందలూరి పాడు రోడ్డుకు రూ.2.15 కోట్లు, రామగోపాలపురం ఆర్అండ్బి రోడ్డు నుండి వెంగలరెడ్డిపల్లి సిసి రోడ్డుకు రూ.60 లక్షలు, పందువ ఆర్అండ్బి రోడ్డు నుండి పందువ గ్రామానికి రూ.90 లక్షల నిధులు మంజూరయ్యాయి. హనుమంతునిపాడు మండలంలో కూటగుండ్ల నుండి పాత మల్లవరం రోడ్డుకు రూ.95 లక్షలు, కూటగుండ్ల నుండి నరవగోపాలపురం రోడ్డుకు రూ.2.25 కోట్లు, ఆర్అండ్బి రోడ్డు నుండి నీలకంఠాపురంకు రూ.1.30 కోట్లు, నందనవనం మల్లప్ప క్షేత్రం రోడ్డు అభివృద్ధికి రూ.20 లక్షల నిధులు మంజూరు చేశారు. సిఎస్పురం మండలంలో డిజిపేట నుండి బొంతవారిపల్లెకు తారు రోడ్డు నిర్మాణానికి రూ.2.35 కోట్లు, పెదరాజుపాలెం నుండి ఎగువపల్లె సిసి రోడ్డుకు రూ.1 కోటి మంజూరయ్యాయి.

పీసీపల్లి మండలం పెదఇర్లపాడు పంచాయతీలో మెట్లవారిపాలెం రోడ్డుకు రూ.1.20 కోట్లు, వాకంవారిపల్లె నుండి ముద్దపాడు రోడ్డుకు రూ.2.30 కోట్లు, బుడ్డారెడ్డిపల్లి ఎస్సీ కాలనీ నుండి పాతపల్లె వరకు తారు రోడ్డు నిర్మాణానికి రూ.1.35 కోట్లు, శంఖరాపురం తారు రోడ్డు నిర్మాణానికి రూ.80 లక్షలు మంజూరయ్యాయి. కనిగిరి మండలం హజీజ్పురం నుండి బిజ్జంవారిపల్లెకు రూ.1.50 కోట్లతో తారు రోడ్డు నిర్మించనున్నారు. తాళ్ళూరు నుండి గుండ్లపాలెం వరకు తారు రోడ్డు నిర్మాణానికి రూ.3.20 కోట్లు విడుదలయ్యాయి. పామూరు మండలంలో పలు రోడ్లకు రూ.4.75 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఇప్పటికే పలు రోడ్లకు ఆయా మండలాల్లో టిడిపి నాయకులు భూమి పూజలు నిర్వహించారు. గురువారం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వెలిగండ్ల మండలంలో గోకులం షెడ్లతో పాటు రోడ్ల నిర్మానానికి భూమి పూజ చేయనున్నట్లు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కీలం ఇంద్రభూపాల్రెడ్డి తెలిపారు. హనుమంతునిపాడు మండలానికి మంజూరైన రోడ్ల నిర్మాణానికి ఇప్పటికే మండల టిడిపి అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇన్చార్జి గాయం తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కుందురు నారాయణరెడ్డిలు భూమి పూజలు చేశారు.

హార్టికల్చర్ హబ్
మన ప్రాంతానికి ఒక వరం
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టెంబర్ 30)
ఆంధ్రప్రదేశ్లోని రాయలసీమతో పాటు మార్కాపురం జిల్లాను కూడా హార్టికల్చర్ హబ్గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 2న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మదనపల్లెలో హార్టికల్చర్ హబ్ను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి సన్నాహాల్లో భాగంగా బుధవారం మార్కాపురం పట్టణంలోని మార్కెట్ యార్డ్ నుండి కంభం బస్టాండ్ వరకు ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో రైతులు ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని ట్రాక్టర్ల ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ప్రాంతానికి హార్టికల్చర్ హబ్ ఒక వరమన్నారు. దీని ద్వారా లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయని, తద్వారా మన ప్రాంతంలో రైతులకు ఉద్యానవన మొక్కలు, శీతల గడ్డంగులు, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, జ్యూస్ ఫ్యాక్టరీలు వస్తాయన్నారు. అది కాకుండా పొలాలను కలుపుతూ భారీ ఎత్తున తారు రోడ్డు నిర్మాణాలు చేపడతామని, తద్వారా రైతులు తమ పంట ఉత్పత్తులను సులభంగా మార్కెట్కు చేర్చుకోవచ్చునని అన్నారు. హార్టికల్చర్ హబ్తో ఈ ప్రాంతంలో సమూల మార్పులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలి
సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలందించాలి
ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 30)
నూతనంగా శిక్షణ పూర్తి చేసుకుని సొంత జిల్లాల్లో విధులు నిర్వహించేందుకు వెళ్తున్న పోలీస్ కానిస్టేబుళ్లకు ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్రాజు దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలందించాలని శిక్షణ పూర్తి చేసుకుని తమ సొంత జిల్లాల్లో కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు బుధవారం కొత్తమామిడిపాలెం వద్ద ఉన్న పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో ఎస్పీ తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 190 మంది ఫ్రెపెండరీ పోలీస్ కానిస్టేబుళ్లు తొమ్మిది నెలల పాటు పోలీస్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుని, తమ సొంత జిల్లాల్లో విధులు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుశాఖలో పని చేయడం అనేది ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ సేవ చేసే గొప్ప అవకాశం అని, పోలీసు ఉద్యోగం మిగిలిన ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో పోలిస్తే ఎంతో భిన్నమైనదని, ఎన్నో సవాళ్ళతో కూడుకున్నదని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. శిక్షణలో భాగంగా ఇండోర్, ఔట్డోర్ శిక్షణతో పాటు చట్టాలు, క్రిమినల్ లా, లా అండ్ ఆర్డర్, ఫిజికల్ ఫిట్నెస్, పరేడ్ డ్రిల్, ఆయుధాల వినియోగం, ట్రాఫిక్ నియంత్రణ, జజుచీూ, సైబర్ క్రైమ్, ఫోరెన్సిక్ సైన్స్, డిజిటల్ ఎవిడెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక పోలీసింగ్ అంశాల పై కూడా శిక్షణ అందించిన దాని పై మీ జిల్లాలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. విధి నిర్వహణను బాధ్యతగా, అంకితభావంతో చేస్తూ, తాము ఎంచుకున్న విధులను ఇష్టపడి పనిచేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విధుల్లో భాగంగా శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రహదారులపై ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. వారు విధులు నిర్వహించే జిల్లాకు, పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావడానికి కృషి చేయాలని, మనందరిదీ ఒకే యూనిఫాం, ఒకే బాధ్యత అనే భావనతో విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ తమ విద్యార్హతలకు అనుగుణంగా జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకుంటూ అంకితభావంతో విధులు నిర్వహించాలని, భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఇటీవల నిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచినందుకు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) యన్ యుగంధర్ బాబు, డిటిసి సీఐ పాండురంగారావు, ఆర్ఐ రవికుమార్, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి...



- పర్చూరులో రూ.10.87 కోట్ల పనులకు శ్రీకారం
-పల్లె పండుగలో 6 మండలాల్లో శంకుస్థాపనలు
- రూ.8.25 కోట్లతో 62 రహదారులు.. - రూ.2.62 కోట్లతో 131 గోకులాలు
భారీ ఎత్తున శంకుస్థాపనలు చేపట్టిన స్థానిక నేతలు

(షణ్ముఖ వెలుగు, మార్టూరు, సెప్టెంబర్ 30)
పర్చూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల సందడి మొదలైంది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో మంజూరైన పనులకు బుధవారం నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో స్థానిక నేతలు పెద్ద ఎత్తున శంకుస్థాపనలు చేశారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాలతో నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం రూ.10.87 కోట్ల పనులకు శ్రీకారం చుట్టారు.



రూ.8.25 కోట్లతో రహదారులు: వీబీజీరామ్జీ పథకం కింద 2026-27 సంవత్సరానికి 51 సీసీ రోడ్లు, 10 బీటీ రోడ్లు, ఒక గ్రావెల్ రోడ్డు కలిపి మొత్తం 62 మెటీరియల్ కాంపోనెంట్ పనులకు పరిపాలనా ఆమోదం లభించింది. వీటి అంచనా వ్యయం రూ.824.99 లక్షలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా నివాసాలకు రహదారి సౌకర్యం, సీసీ, బీటీ రోడ్లు, ప్రతి నియోజకవర్గానికి ఒక గ్రావెల్ రోడ్డుకు ప్రాధాన్యం ఇచ్చారు.
మండలాల వారీగా రహదారి పనులు : మార్టూరులో 28 పనులు రూ.602.58 లక్షలు (18 సీసీ, 10 బీటీ రోడ్లు), పర్చూరులో 11 పనులు రూ.91.71 లక్షలు, కారంచేడులో 8 పనులు రూ.37.42 లక్షలు (7 సీసీ రోడ్లు,1గ్రావెల్ రోడ్డు), యద్దనపూడిలో 8 పనులు రూ.52.70 లక్షలు, ఇంకొల్లులో 4 పనులు రూ.20.48 లక్షలు, చినగంజాంలో 3 పనులు రూ.20.10 లక్షలు విడుదలయ్యాయి. మొత్తం నిధుల్లో మార్టూరు మండలానికే సింహభాగం దక్కింది.
131 గోకులాలకు రూ.2.62 కోట్లు....రహదారి పనులతోపాటు పశుపోషకుల కోసం మంజూరైన రూ.2.62 కోట్ల విలువైన 131 గోకులాలకు ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు ఆయా గ్రామాల నేతలు శంకుస్థాపనలు చేశారు. దీంతో గ్రామాలలో సందడి వాతావరణం నెలకొంది.

హై స్కూల్ ప్లస్ ఎస్ఎంసి
చైర్మన్గా నాయబ్ రసూల్ ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 30)
గిద్దలూరు పట్టణంలోని హైస్కూల్ ప్లస్ లో మంగళవారం జరిగిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలల్లో షేక్ నాయాబ్ రసూల్ ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సిద్దేశ్వర శర్మ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు గిద్దలూరు మండల ఎన్నికల పరిశీలకులుగా డాక్టర్ మొర్రి. పిచ్చయ్య హాజరై ఎన్నికలను నిర్వహించారు. 15 మంది స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ గా చల్లా జ్యోత్స్న ను ఎన్నుకోవడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య మరియు షేక్ మరియం బీబీ లను ఎస్ఎంసి సభ్యులుగా ప్రధానోపాధ్యాయులు ఆమోదించారు. ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లకు మండల విద్యాశాఖ అధికారి అశ్వని కుమార్, పరిశీలకులు పిచ్చయ్య ఎన్నిక పత్రాలను అందజేశారు.ఎన్నికల ప్రక్రియలో బాల గురవయ్య, స్వామి కుమార్, విజయరాజు, శోభారాణి, పీరయ్య, కరుణాకర్, ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, బ్రహ్మం, జయ భారతి తదితరులు పాల్గొని ఎన్నికైన నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘణంగా అంగన్వాడీ ఉత్సవ్ నిర్వహణ





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 30)
అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సమతుల్య ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణిశ్రీ కోరారు.బుధవారం మండలంలోని పెదగంజాం సెక్టార్ పరిధిలోని మున్నంవారిపాలెం మరియు రైల్వే సెంటర్ అంగన్వాడి కేంద్రం నందు పోషణ మాసోత్సవాల్లో భాగంగా "అంగనవాడి-ఉత్సవ్" కార్యక్రమన్ని సూపర్వైజర్ వాణిశ్రీ అధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ వాణిశ్రీ తల్లులకు పోష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ వైవిధ్య భరితమైన ఆహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. రోజువారీ భోజనంలో ఆకు కూరలు, పప్పుధాన్యాలు, పాలు, గుడ్లు ఉండేలా చూసుకోవాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్త డి రేణుకదేవి, ఆయా డి నాగకుమారి చిరుధాన్యాలు, పండ్లు, ఆకుకూరలు, మొలకెత్తిన గింజలు, కూరగాయలతో చేసిన చిత్రాన్ని చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చిన్నురులు, తల్లులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థి పదవి విరమణ సందర్భంగా ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 30)
మండలంలోని పెదగంజాం గ్రామనికి చెందిన 1980-81 పది తరగతి పూర్వ విద్యార్థి కోమట్ల భావనారాయణ రెడ్డి హైదరాబాద్ అంబర్ పేట ఏఆర్ హేడ్ క్వార్టర్ నందు సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి బుధవారం పదవి విరమణ పోందారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కోమట్ల భావనారాయణ రెడ్డి, ధనలక్ష్మి దంపతులను పోలీస్ కమాండెంట్ త్రిలోధ్ నాథ్ రెడ్డి పూలమాల,శాలువాతో ఘనంగా సత్కరించి, భావనారాయణరెడ్డి, సమర్థవంతమైన సేవలను అభినందించి పోలీస్ మర్యాదలతో ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద విరమణ పొందిన పోలీసు అధికారులకు సత్కారం

జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 30)

సుదీర్ఘకాలం సేవలందించి ఉద్యోగ స్వచ్ఛంద విరమణ పొందిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు సన్మానించి, వారికి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు అత్యుత్తమ సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన మార్కాపురం డీఎస్పీ యు నాగరాజు, పీసీఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ కె వేణుగోపాల్, ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎ ఎస్ఐ ఎస్ కె జిలానీ బాషా, అలాగే స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందిన త్రిపురాంతకం పోలీస్ స్టేషన్‌లో హైకోర్టు లైజన్ ఎ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్ రామారావులను బుధవారం జిల్లా పోలీసు కల్యాణ మండపంలో ప్రకాశం జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ పోలీస్ శాఖకు సుదీర్ఘకాలం పాటు నిబద్ధత, అంకితభావంతో అందించిన సేవలను ఎప్పటికీ మరువలేమన్నారు. విధి నిర్వహణలో కేటాయించిన అన్ని విధులను సమర్థవంతంగా నిర్వహించి మంచి అధికారులుగా పేరు తెచ్చుకోవడం అభినందనీయమన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలతో పోలిస్తే పోలీసు శాఖలో విధులు భిన్నంగా ఉంటాయని, ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ సేవలందించే అవకాశం పోలీసు శాఖలోనే అధికంగా ఉంటుందన్నారు. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో చూపిన నైపుణ్యం, వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభం సమయంలో తీసుకున్న చర్యలు, కోర్టులో లైజన్‌గా పోలీస్ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తాయని అన్నారు. వారి సర్వీసులో అనేక క్లిష్టమైన కేసులు ఎదురైనప్పటికీ, మనోధైర్యంతో, నాయకత్వ నైపుణ్యంతో వాటిని విజయవంతంగా పరిష్కరించారని తెలిపారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను కూడా చక్కగా నిర్వర్తించి, తమ పిల్లలను మంచి విద్యావంతులుగా తీర్చిదిద్ది, వారు ఉన్నత స్థానాల్లో నిలిచేలా చేశారన్నారు. రిటైర్మెంట్ అనంతరం ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.

ఉద్యోగ విరమణ తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్‌లో ఎటువంటి సహకారం అవసరమైనా పోలీసు శాఖ తప్పకుండా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఓఎస్డీ (అడ్మిన్) నవజ్యోతి మిశ్రా, ప్రకాశం జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) యన్ యుగంధర్‌బాబు, కందుకూరు డిఎస్పీ బాలసుబ్రమణ్యం, దర్శి డిఎస్పీ బాలమురళికృష్ణ, సీఐలు, ఎస్ఐలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





రామయపట్నం పోర్టు ప్రాంత నిర్వాసితుల సమస్యలను తెలుసుకునేందుకుపోర్టు ఏరియా గ్రామాల్లోసిఐటియు జిల్లా నాయకత్వం పర్యటనలి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 30)

రామాయపట్నం పోర్టు ప్రైవేటీకరణ ఫలితంగా వస్తున్న నిర్వాసితుల సమస్యలను తెలుసు కునేందుకు సిఐటియు జిల్లా నాయకత్వం రేపు అక్టోబర్ ఒకటో తేదీన ఆయా గ్రామాల్లో పర్యటిస్తుందని, పోర్టు నిర్వాసితుల సంఘం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు తెలిపారు. ఒకటవ తేదీ ఉదయం ఏడు గంటలకు, శాంతినగర్ లో ప్రారంభమై, ఏలూరుపాడు, సోలార్ ప్లాంటు గేటు, చేవూరు, రావూరు, సాలిపేట, కర్లపాలెం, రామాయపట్నం పల్లెపాలెం, ఆవులవారి పాలెం, మొండివారి పాలెం, మీదుగా, సాయంత్రం కరేడు చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఈ పర్యటనలో సిఐటియు జిల్లా నాయకత్వం, జీవీ కొండారెడ్డి, ఎం రమేష్, కాలం సుబ్బారావు, జి శ్రీనువాసులు, పి కల్పన, సిహెచ్ మజుందార్ తదితరులు ఉంటారని ఆయన తెలిపారు. 5వ తేదీ రామాయపట్నం పోర్టు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబట్టే టెండర్లను ఆపివేయాలని, 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని, కరువు భృతి ఇవ్వాలని,జెట్టీ పనులు వెంటనే ప్రారంభించాలని, చేవూరు దళితులభూమికి నష్టపరిహారం చెల్లించాలని, రామాయపట్నం పల్లెపాలెం, సాలిపేట గ్రామాలను అక్కడి నుండి తరలించాలని, సిఐటియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఈ పర్యటనను ఆయా



గ్రామాలలోని ప్రజలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు జీవీబీ కుమార్,ఎస్. ఏ గౌస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.





ఆంధ్రకేసరిలో వెస్ట్ జోన్ యన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ సెలక్షన్స్ 2026 ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 30)

ఒంగోలులోని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో బుధవారం ఉదయం వెస్ట్ జోన్ యన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ సెలక్షన్స్ 2026 ప్రారంభ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డివిఆర్ మూర్తి మాట్లాడుతూ యన్ఎస్ఎస్ వాలంటీర్లు క్రమశిక్షణతో కూడిన అలవాట్లుతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, శారీరిక మానసిక దృఢత్వం కలిగి ఉండాలని సూచిస్తూ జాతీయ సమైక్యతను కాంక్షిస్తూ ఉండాలని తెలిపారు. ఎక్కడ ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పిడినా, ఏ కార్యక్రమాలు జరిగినా మొదటి గుర్తుకు వచ్చేది వాలంటీర్లేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమా

నికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ సంచాలకులు ఆర్ సైదా మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరుగా యన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉండాలని, ప్రతి ఒక్కరూ జీవితంలో కనీసం ఒక మొక్కనైనా నాటాలని, ప్రతి వాలంటీర్ రక్త దానం చేయాలని, ఎయిడ్స్‌ను కంట్రోల్ చేయాలంటే దాని పట్ల అప్రమత్తంగా ఉంటూ, ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ గల్లీ స్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు ఎదగాలని, వ్యక్తిత్వ వికాసం కలిగి ఉండాలని కోరారు. మరొక అతిథిగా హాజరైన ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరి బాబు మాట్లాడుతూ నేటి యవతరానికి సమాజంలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొనే ధైర్యం కావాలని తెలిపారు. విశ్వవిద్యాలయం కాలేజీస్ ప్రిన్సిపాల్ ఆచార్య యన్ నిర్మలామణి మాట్లాడుతూ జాతీయ స్థాయి దాకా ఎదిగేలా ప్రతి వాలంటీర్ ప్రయత్నం చేయాలని కోరుతూ అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం యన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డామండే హర్షప్రీతమ్ దేవ్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మరి కొన్ని కళాశాలకు మరో నలభై ఎన్ఎస్ఎస్ యూనిట్లను మంజూరు చేయాలని ప్రాంతీయ సంచాలకులు సైదాను కోరారు. ఈ సందర్భంగా యన్ఎస్ఎస్ వాలంటీర్లకు పరుగుపందెం, పెరేడ్, ఇంటర్వ్యూ, ముఖాముఖి పరీక్ష ద్వారా పిఆర్డీ సెలక్షన్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యన్ఎస్ ఎస్ ప్రాంతీయ సంచాలక కార్యాలయ కార్యదర్శి యన్ సంజయ్ కుమార్, కామర్స్ ఫ్యాకల్టీ అసిస్టెంట్ ప్రొఫెసర్ యస్ విజయకుమార్, యన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



సమాజం మెచ్చే ఉత్తమ పౌరులుగా ఎదగాలి

ప్రధానోపాధ్యాయులు మునగాలచంద్రశేఖర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టెంబర్ 30)

మండలంలోని లింగారెడ్డికాలనీలో గల మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు షేక్ మౌలాలి సేకరించి రూపొందించిన మంచి మాటలు పాంప్లేట్స్‌ను బుధవారం శత వసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల (మార్కాపురం)లో ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖరరెడ్డి ఆవిష్కరించారు. చిన్నతనం నుంచే చదువుతో పాటు సహనం, ఓర్పు, మానవతా విలువలు, మంచి నడవడిక, సత్ప్రవర్తన కలిగి నైతిక విలువలు నేర్చుకోవాలి. సమాజంలో బాధ్యతాయుతమైన ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు తెలిపారు. విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి తోట నరసింహులు సహకారంతో 700 మంది విద్యార్థులకు, మంచి మాటలు పాంప్లేట్స్ అందజేసి నైతిక విలువలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం మంచి కార్యక్రమం అని ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వై సైమన్, ఓ వీరారెడ్డి, జియల్ రమేష్, వినోద్, దండ వెంకటరెడ్డి, తోట విజయసారథి, షేక్ మౌలాలి, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 30)

ప్రతీ విద్యార్థి అమ్మ పేరుతో ఒక మొక్కనాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎన్సిసి అధికారి సుబ్బారావు సూచించారు. 23ఆంధ్రా బెటాలియన్ పరిధిలోని స్థానిక చిన్నగంజాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మాకి నామ్ ఎక్ పేడ్ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి అధ్వర్యంలో ఎన్సిసి విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రజలు మత్తు పదార్థాలకు బానిస కాకూడదని ఎన్సిసి అధికారి సుబ్బారావు వివరించారు. కార్యక్రమంలో ఎన్సిసి అధికారి సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం ఇవ్వాలి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 30)

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఏఎఫ్ ఏజేఏసీ తరఫున మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవో బి సతీష్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఉపాధి హామీ పనులకు క్షేత్రస్థాయిలో కీలకంగా పనిచేస్తున్న కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత పెంచాలని వారు తెలిపారు. ప్రస్తుతం అందుతున్న రూ 5,745 వేతనంతో కుటుంబ పోషణ భారంగా మారిందని పేర్కొన్నారు. అక్రమ తొలగింపులను అరికట్టి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. డివిజన్ లేదా మండల స్థాయిలో అవకాశం కల్పించాలని అర్వహత, అనుభవం ఉన్నవారికి పదోన్నతులు ఇవ్వాలని కోరారు. విధి నిర్వహణలో మరణం లేదా అంగవైకల్యం చెందిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియో ఇవ్వటంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. తమ సమస్యలను అక్టోబర్ ఐదు లోపు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు దిగుతామని కమిటీ తరపున తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చల్లా సురేష్ బాబు, ఉపాధ్యక్షులు ఆదాము, మధు బాబు, మల్లికార్జునరావు, ఇజ్రాయిల్, మాధవరావు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంగన్వాడి ఉత్సవాలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 30)

మండలంలోని పై రెడ్డిపాలెం, వెంకుపాలెం గ్రామాల్లో బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రిజ్వానా ఆధ్వర్యంలో అంగనవాడి ఉత్సవం కార్యక్రమం నిర్వహించారు. రిజ్వానా మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార సేవల ప్రాధాన్యతను వారికి తెలిపారు. పిల్లలు ఎదుగుదల,ఎత్తు,బరువు ఆరోగ్య పరిస్థితిలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంలు నాగజ్యోతి, ఉపాధ్యాయులు బసవయ్య, లక్ష్మీ ప్రసన్న, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువత కోసం మండవ సేవలు స్ఫూర్తిదాయకం

ఎంపీఎల్ క్రికెట్ టోర్ని ప్రారంభోత్సవంలో జూలకంటి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 30)



వెనుకబడిన పలనాడులో యువత కోసం మండవ చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం స్థానిక ,ఎస్ కే బి ఆర్ కళాశాల క్రీడా మైదానంలో మండవ మాచర్ల ప్రిమియమ్ లీగ్, ఎం పి ఎల్,క్రికెట్ టోర్ని ప్రారంభోత్సవం వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. క్రీడాకారులను పరిచయం





చేసుకుని, ట్రాస్ వేసి టోర్ని మొదటి మ్యాచ్ ను ప్రారంభించారు. యువత కోసం జాతీయ స్థాయి ప్రమాణాలతో క్రికెట్ లీగ్ ను నిర్వహించడం పట్ల మండవ రవిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తి నింపేలా క్రికెట్ పోటీలు నిర్వహిచడం అభినందనీయమన్నారు. పట్టదల, దీక్ష, కఠోర శ్రమలతో పడిలేచే కెరటాలాంటి క్రీడాకారుల ప్రయాణం ఏదో ఒక రోజు విజయ తీరాన్ని చేర్చుతుందని సూచించారు. క్రీడాల్లో రాణించి, పతకాలను సాధించిన క్రీడాకారులకు కూటమి ప్రభుత్వం గౌరవించి మెగా డీఎస్సీలో ఉద్యోగాలు అందిస్తే, వారిని వైసీపీ నాయకులు, జగన్‌రెడ్డి ఘోరంగా దూషించి, అవమానిస్తున్నారని మండిపడ్డారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా వందల కోట్లు కొల్లగొట్టిన జగన్ రెడ్డికేం తెలుసు క్రీడాకారుల విలువ అని ఎద్దేవా చేశారు. వెనుకబడి మాచర్ల నియోజకవర్గంలో ఉన్న యువత కోసం అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్న మండవ రవికి తన వంతు సహాయసహకారులు ఎప్పుడూ ఉంటాయన్నారు. త్వరలో క్రీడాకారులు కోసం క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని, స్థల పరిశీలన జరుగుతోందన్నారు. అలానే తన సొంత ఖర్చులతో క్రికెటర్లు నెట్ ప్రాక్టీస్ కు వసతులు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు యాగంటి మల్లికార్జునరావు, కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, మద్దిగపు వెంకటరామిరెడ్డి, టీడీపీ పట్టణాధ్యక్షులు కొమెర దుర్గారావు, మదార్ సాహెబ్, టోర్నీ ఆర్గనైజింగ్ టీమ్ అన్వర్ బాషా, క్రాంతి కుమార్, చిన్ని, కేపీచారి, సాంబ, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి నాడు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం


శ్రీ రామకృష్ణ సేవాసమితి

అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి రోజు నుండి గ్రామాలు, పట్టణాలలో అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 30)

అక్టోబర్ 2 శుక్రవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో మరియు మండల న్యాయశాఖ కమిటీ మాచర్ల వారీ ఆధ్వర్యంలో మద్యపానం, గుట్కాలు ముఖ్యంగా మాదకద్రవ్యాలు వాడుట వలన కలిగే ఇబ్బందుల గురించి ప్రజలకు, ముఖ్యంగా యువకులకు ,విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు, మాచర్ల మండల న్యాయశాఖ కమిటీ సభ్యులు మరియు పల్నాడు దిశా కమిటీ సభ్యులు మెట్టు గోవింద రెడ్డి తెలియజేశారు. మద్యపానం, గుట్కాలు, మాదకద్రవ్యాలు వినియోగించుకోవడం వల్ల ప్రజలకు కలిగే అనారోగ్యాలు, ఆర్థిక ఇబ్బందులు ముఖ్యంగా అనేక యాక్సిడెంట్ జరిగి అనేక మంది ప్రజలు ముఖ్యంగా యువకులు చనిపోతున్నారు. దాని వలన ఎంతో మంది మహిళలు భర్తను కోల్పోయి వితంతువులై కుటుంబ పోషణ చేసుకోలేక అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారు.ముఖ్యంగా పిల్లలు అనాధలుగా మారి, చదువు మధ్యలో ఆగిపోయి,చెడు వ్యసనాలకు బానిసయ్యి, సంఘ విద్రోహ శక్తులుగా మారి దేశాభివృద్ధినీ వెనక్కి తీసుకెళ్తున్నారు. అనేక మంది యువకులు నిర్వీరులుగా మారి ఎటువంటి పనులు చేయకుండా, చెడు వ్యసనాలకు బానిసలై, అనామకులుగా మారి, గ్రామాల్లో, పట్టణాలలో తిరుగుతున్నారు. భారతదేశంలో ఉన్నటువంటి యువత ప్రపంచంలో ఏ దేశంలో కూడా లేదని మన రాజకీయ నాయకులు చెబుతూ ఉంటారు. అది వాస్తవమే కానీ ఎలాంటి యువత మన దగ్గర ఉన్నది, ఎటువంటి పరిస్థితులలో ఉన్నారు, వారు ఎలాంటి పనులు చేస్తూ ఉన్నారు అనేది గమనించకుండా కేవలం సంఖ్యా మాత్రమే చెబుతూ ఉన్నారు. కాబట్టి దయచేసి రాజకీయ నాయకులకు, మేధావులకు, విద్యావంతులకు, దేశంలోని



పెద్దమనుషులకు నేను సూచన మాత్రమే చేస్తూ ఉన్నాను. మనము ఇలానే ఎవరు పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో మనం ఎలాంటి భారతదేశాన్ని చూస్తాము ముఖ్యంగా ఎలాంటి యువతను చూస్తాము అనేది నాకు చాలా భయంగా ఉన్నది. కావున రేపు వచ్చే ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు కూడా మద్యపానం ,గుట్కాలు, పాన్ పరాగ్లు, ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తామని ప్రజలకు వాగ్దానం చేయాలని తమ తమ మేనిఫెస్టోలో పెట్టాలని నేను కోరుకుంటున్నాను. దీనిపై మనమందరం నడుంబిగించి అన్ని రాజకీయ పార్టీల లోని నాయకులను మేల్కొలిపి, మహానుభావులు కలలు కన్నా నవభారత నిర్మాణం జరగాలంటే మంచి క్రమశిక్షణ, దేశభక్తి, వజ్ర సంకల్పం, ఆత్మవిశ్వాసం గల మంచి యువతను తయారు చేసే బాధ్యతను మనందరం తీసుకో వాలని ఆకాంక్షిస్తున్నాను. ముఖ్యంగా మద్యపానంపై, మాదకద్రవ్యాలపై, గుట్కాలు పాన్ పరాగ, ప్లాస్టిక్ లపై నిషేధం విధించాలని కోరుకుంటూ దాని వలన కలిగే దుస్పరినామాలపై ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యతను మనమందరము తీసుకోవాలని కుల, మత ,భాష, వర్గ, రాజకీయ ఎలాంటి భేదం లేకుండా మనమందరము శాంతియుతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులకు తెలియజేసే బాధ్యతను తీసుకోవాలని నేను కోరుకుంటున్నాను .కాబట్టి మనందరం పేద ప్రజల కోసం, సమాజం కోసం ,దేశం కోసం త్యాగం చేస్తూ, సేవ చేస్తూ 2047వ సంవత్సరానికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా చూడాలని, మన ప్రధానమంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కలలుగన్న వికసిత్ భారత్ ను తయారు చేసే బాధ్యతను మనందరం తీసుకోవాలని కోరుకుంటున్నాను. ఈ శాంతియుత ఉద్యమానికి మనందరం కలిసి నడవాలని మనసా, వాచా, కర్మణా కోరు కుంటున్నాను. ఈ సందర్భంగా గ్రామాలలో, పట్టణాలలో ఉన్న తల్లి, తండ్రి లేని పిల్లలను మరియు నిరుపేద పిల్లలను, ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు మధ్యలో ఆగిపోయిన పిల్లలను షేరదీసి వారికి చదువు పూర్తి అయ్యేంతవరకు చదివించే బాధ్యతను స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ తీసుకుంటుందని నేను తెలియజేస్తున్నాను. మా మండల న్యాయ సేవా కమిటీ ద్వారా గ్రామాలలో ప్రజలకు అయినా, పట్టణాల్లో ప్రజలకు అయినా న్యాయ సలహాలు అందించే బాధ్యతను మా మండల న్యాయ సేవా కమిటీ తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానన్నారు.

బద్వేల్ తాలూకా ఏపీ ఎన్జీవోస్ సంఘం అధ్యక్షులుగా రొండా అమర్నాథరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

అమర్నాథ్‌రెడ్డికి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపిన పలువురు ఉద్యోగులు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 30)

బద్వేల్ తాలూకా ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులుగా బుధవారం రొండా అమర్నాథరెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్జీవో సంఘం జిల్లా నాయకులు తెలిపారు. బుధవారం జరిగిన ఓ పదవీ విరమణ కార్యక్రమంలో



ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు జేఏసీ చైర్మన్ బలపనూరు శ్రీనివాసులు, అధ్యక్షతన ఎలక్షన్ అబ్జర్వర్ గా నియమింపబడిన జిల్లా ట్రెజరర్ శ్రీనివాసులు పలువురు రొండా అమర్నాథరెడ్డిని బద్వేల్ తాలూకా అధ్యక్షులుగా జేఏసీ చైరన్‌గా నియమించినట్లు వారు తెలిపారు. అనంతరం పలువురు అమర్నాథ్ రెడ్డికి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరంగ కృషి చేస్తామని నూతనంగా నియమితులైన అధ్యక్షులు రొండా అమర్నాథరెడ్డి తెలిపారు. ఎన్నికల సలహాదారుగా వ్యవహరించిన జిల్లా కోశాధికారి టి శ్రీనివాసులు నేతృత్వంలో బద్వేల్ తాలూకా నూతన అధ్యక్షుడిగా, జేఏసీ చైర్మన్‌గా ఆర్. అమరనాథ్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఉపాధ్యక్షులు పి మధుసూధనరెడ్డి, టివిఎన్ఎస్ కృష్ణ శర్మ, మహిళా విభాగం నుంచి లక్ష్మీనరసమ్మ, సహ కార్యదర్శులు కే వెంకటేశ్వర్లు, ఓ శారదమ్మ, చంద్రకళ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు రాజేష్ కుమార్, మురళీకృష్ణ, శ్రీనివాసులు, శరత్ చంద్ర, యుటీఎఫ్ నాయకులు మాదన విజయకుమార్, ఓబుల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షులు జీ. వి. సుబ్బారెడ్డి, హెడ్ మాస్టర్ శేషాద్రి, జిల్లా సహ కార్యదర్శి డి. పద్మనాభం, పి. శైలేశ్వర రెడ్డి, గౌరవ అధ్యక్షులు సాధు వెంకటేశ్వర్లు, కార్యదర్శి వి. శివరామి రెడ్డి, కోశాధికారి కే రమణ, ఎం శ్రీనివాసరెడ్డిలతో పాటు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా మండవ పుల్లయ్య వర్ధంతి వేడుకలు





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 30)

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద బుధవారం మండవ పుల్లయ్య 13వ వర్ధంతి వేడుకలు మండవ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ దామచర్ల ఆంజనేయులు మండవ పుల్లయ్య విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సేవలను గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మండల టిడిపి నాయకులు కొండగుంట శ్రీనివాసరావు, మండవ మురళీమోహన్, పల్లపోతు రమేష్ బాబు, ఘట్టమనేని సుబ్బారావు, దాసరి కృష్ణారావు, మన్యం రమణయ్య, పల్లపోతు వెంకట్రావు, ఎర్ర నరేంద్ర, ఉన్నం శ్రీనివాసరావు, చల్లా శ్రీనివాసరావు, కాటూరి మాధవరావు, ఓరుగంటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

పాదిలి పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తాం

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 30)

పొదిలి పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పొదిలి పట్టణంలోని 5, 6వ వార్డుల్లో రెండు రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ నిధులు హెచ్ఏఎం పథకం కింద మంజూరైన రూ.20 కోట్లతో గత మూడు రోజుల నుండి పొదిలి పట్టణంలోని పలు సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పొదిలి పట్టణంలో కనీసం ఒక్క సీసీ రోడ్డు వేసిన పాపాన పోలేదని, వార్డుల్లో కనీస వసతులైన రోడ్లు, డ్రైన్లను గాలికి వదిలేసారన్నారు. కానీ ఇప్పటి కూటమి ప్రభుత్వం ప్రజల పట్ల చిత్తశుద్ధితో ఇటీవల మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పొదిలి పట్టణానికి రూ.20 కోట్ల రూపాయల నిధులు సీసీ రోడ్లకు మంజూరు చేశారన్నారు. వారికి పొదిలి పట్టణ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. పొదిలి పట్టణానికి రూ.165 కోట్లతో ఇంటింటికి పైప్ లైన్ స్కీం ద్వారా ఆరు నెలల్లో పనులు పూర్తి చేసి త్రాగునీరు అందించి నీటి సమస్యను అధిగమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, ముల్లా ఖుద్దూస్, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, పొదిలి నగర పంచాయతీ క్లస్టర్ ఇన్‌ఛార్జి వరికుంట్ల అనిల్ (పండు), గొట్లగట్టు మాజీ సర్పంచ్ పెరికె సుఖదేవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మీగడ ఓబుల్‌రెడ్డి, ముస్లిం మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు 3వ తేదీకి వాయిదా

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 30)



అక్టోబర్ ఒకటవ తేదీ నిర్వహించాల్సిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు అక్టోబర్ 3వ తేదీకి వాయిదా పడినట్లు బద్వేలు మండల విద్యాశాఖ అధికారి ఎస్ మల్లిక ఒక ప్రకటనలో తెలియజేశారు. 1వ తేదీ హార్టికల్చర్ కు సంబంధించిన వివిధ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా చేపట్టాల్సి ఉన్నందున, జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు అక్టోబర్ 3వ తేదీ ఎస్ఎంసి ఎన్నికలను నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ఎస్ఎంసి ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా తయారీ, అభ్యంతరాల స్వీకరణ, ఓటర్ల తుది జాబితా ప్రకటన వంటి కార్యక్రమాలను అన్ని పాఠశాలల స్థాయిలో చేపట్టామన్నారు. 1 తేదీ నిర్వహించాల్సిన ఎన్నిక వాయిదా పడినందున మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులందరూ ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి 3 తేదీ ఎస్ఎంసి సమావేశం నిర్వహించి ఎన్నిక జరపాలని తెలియజేశారు.

గోనసపుడిలో బిన్ బ్యాగ్ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టంబర్ 30)

మండల పరిధిలోని గొనసపూడి పంచాయతీ నందు మండల ఎంపీడీవో కె ధనలక్ష్మి ఆధ్వర్యంలో క్లాప్ మిత్ర సభ్యులకు హెల్త్ క్యాంపు, బిన్ బ్యాగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బిన్ బ్యాగ్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానాన్ని గురించి అలాగే దాని ప్రాముఖ్యతను ప్రజలను అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్ర సభ్యులకు హెల్త్ క్యాంపు నిర్వహించి ఆరోగ్య పరిక్షలు చేయించారు. అనంతరం ఎంపిడిఓ కె ధనలక్ష్మి ఎస్‌డబ్ల్యూపిసి షెడ్‌ను సందర్శించి వర్మి కంపోస్ట్ తయారీ విధానం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే ధనలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో టి సుధాకర్‌రావు, సెక్రటరీ, ఆశ వర్కర్స్, డ్వాక్రా సంఘాల మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
9 | 01.10.26 గురువారం


ఒంగోలు గిత్తల రాజసంతో మైమరిచిన ప్రకాశం సీమ















కన్నులపండువగా 'ఒంగోలు ఉత్సవం' భారీ ర్యాలీ
100 జతలతో ఒంగోలు జాతి గిత్తల ఘన ప్రదర్శన
జనసంద్రంగా మారిన ప్రకాశం సీమ
ప్రకాశం సీమలో పౌరుష నాదం..
కన్నులపండువగా 'ఒంగోలు గిత్తల' మహోత్సవం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 30)

ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి 150 వసంతాలు పూర్తయిన చారిత్రాత్మక శుభసందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'ఒంగోలు ఉత్సవం' నగరంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక పండుగ వాతావరణాన్ని నింపింది. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం ఒంగోలు వీధుల్లో కన్నులపండువగా సాగిన 'ఒంగోలు గిత్తల భారీ ర్యాలీ' పౌరుషానికి, తెలుగువారి సంస్కృతికి అద్దం పట్టింది. నగరంలోని మినీ స్టేడియం వద్ద ఘనంగా ప్రారంభమైన ఈ శోభాయాత్ర అద్దంకి బస్టాండ్ సెంటర్ వరకు అత్యంత వైభవంగా సాగింది. ఒంగోలు నగర చరిత్రలోనే కాకుండా ప్రకాశం జిల్లా సాంస్కృతిక చరిత్రలోనే ఇది ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిపోయేలా వేడుకలు జరిగాయి. తెలుగు నేల గర్వించదగ్గ ఒంగోలు జాతి విశిష్టతను చాటిచెబుతూ ఏకంగా 100 జతల ఎద్దులు ఈ ర్యాలీలో ఊరేగాయి. కాడికి కట్టిన ఒంగోలు గిత్తల కట్టుదిట్టమైన శారీరక సౌందర్యం, మెడలో మెరిసే గజ్జెల రవళులు, శబ్దించే గంటల నాదాలు నగర ప్రజలను ఎంతగానో పులకింపజేశాయి. మినీ స్టేడియం నుంచి అద్దంకి బస్టాండ్ వరకు దారి పొడవునా విద్యుత్ కాంతుల వెలుగులు, రంగురంగుల తోరణాలు, పూల అలంకరణలతో ఒంగోలు నగరం అంగరంగ వైభవంగా మారి అచ్చమైన పల్లెటూరి పండగ శోభను సంతరించుకుంది. గిత్తల రాజసాన్ని, వాటి నడకలోని అందాలను చూసిన జనం ఆనందంతో మురిసిపోయారు. మన ప్రసిద్ధ ఒంగోలు గిత్తల సౌందర్యాన్ని చూసేందుకు ఒంగోలు నగరవాసులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన వేలాదిమంది ప్రజలతో వీధులన్నీ జనసంద్రంగా మారాయి. దారి పొడవునా పూల వర్షం కురిపిస్తూ, చప్పట్లు, హర్షధ్వానాలతో ప్రజలు ఈ ఘట్టాన్ని తిలకించారు. మున్సిపాలిటీ 150 ఏళ్ల పండుగ వేళ సాగిన ఈ చారిత్రాత్మక ఎద్దుల ఊరేగింపు ప్రతి ఒక్కరి హృదయాల్లో చెరగని మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుంది.



గిత్తల రాజసానికి పురస్కారాల నీరాజనం

విజేతలకు ఘనంగా ప్రైజ్ మనీ, బహుమతుల ప్రదానం

ప్రదర్శనలో విశేషంగా ఆకట్టుకుని విజేతలుగా నిలిచిన గిత్తల యజమానులు లింగారెడ్డి శ్రీకాంత్‌రెడ్డి(రూ.50,000), రాయపాటి విశ్వేశ్వరరావు (రూ.40,000)లకు నగదు పురస్కారాలు (ప్రైజ్ మనీ), ప్రత్యేక బహుమతులను అందించి అభినందించారు. మన ప్రాంతీయ సాంప్రదాయాన్ని, పశు సంపదను కాపాడుకుంటూ వస్తున్న రైతు సోదరులను, గిత్తల యజమానులను ఈ సందర్భంగా కొనియాడారు.


ఎద్దుల బండ్ల పై ప్రజా ప్రతినిధులు, అధికారుల ఊరేగింపు

ఈ అపూర్వ ఘట్టంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఒంగోలు జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య యాదవ్, గొట్టిపాటి లక్ష్మి, తదితర ప్రముఖులు ఎద్దుల బండ్ల పై ప్రయాణించి ఉత్సవ శోభను ద్విగుణీకృతం చేశారు.



















ఒంగోలు మున్సిపాల్టీ 150 సంవత్సరాల చారిత్రక వేడుక దృశ్యమాలిక























